కీలకమైన సమస్య భూ సమస్య - ఈ సమస్యను పరిష్కరించకపోతే వుంటే చాలా కష్టము—దానిగురించి Planning Commission కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పింది. ఈ ప్రభుత్వము పెద్ద భూస్వాములకు ఎలా ప్రాతినిధ్యము వహిస్తుందో యీ celing చట్టమే స్పష్టము చేస్తుంది. భూస్వాముల హక్కులను వారి భూములను రక్షించేదానికి యీ చట్టము చేయబడిందని ఆచరణలో రుజువు అయింది. ఈ పరిస్థితులలో చట్టము మార్చి ఒక బిల్లును తెచ్చి ఆహార సమస్యను పరిష్కరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రెండవది కౌలుదారులు ఉన్నారు - నాలుగైదు ఏండ్ల క్రిందవున్న - ఆభూములలో మట్టిపోసుకొని పంట పండించే — దమ్ము యీనాడు కౌలుదారులలో లేకుండాపోయింది. ఈ సంవత్సరము వుంటే మరు సంవత్సరము బేదఖలు చేస్తున్నారు. అందుచేత పంట పండించడానికి పూనుకోవడము లేదు. దానిగురించి కూడా సమన్వయ బిల్లు తెచ్చారు. కొండా వెంకటరంగారెడ్డిగారు వున్న కాలములో Select Committee ని వేశారు. చాలాకాలము నడిచింది. అదిపోయింది. ఈ ప్రభుత్వములో నూకల రామచంద్రారెడ్డిగారు Chairman గా Select Committee వేశారు. అది పోయింది. భూ సంస్కరణలకు సంబంధించి కొద్దో గొప్పో చేయాలనే ఉద్దేశము యీ ప్రభుత్వానికి ఏకోశాన లేదని యీ కౌలుదారీచట్టము స్పష్టము చేస్తున్నది — పైవారు ఎంత చెప్పినప్పటికి రాష్ట్ర ప్రభుత్వము చెవిని పెట్టడము లేదు. Planning Commission వెంటనే సంస్కరణలు చేయండి. కౌలుదారులకు రక్షణ కల్పించండి అని ఎంత చెప్పినా pending లో పెడుతున్నారు. భూసంస్కరణల విషయములో కాగితాలపైన గీతలు గీయడము తప్ప ఆచరణలో మాత్రము యీ ప్రభుత్వము పంచనని మొండికేసి కూర్చుంది. కౌలుదారుచట్టము గతి ఆ విధంగా వుంది. గరిష్ట పరిమితి చట్టము యీ విధంగా వుంది. రెండో ప్రక్కన ప్రభుత్వ భూములున్నాయి. చాలామంది భూమి లేనివారు, పదిపదిహేను సంవత్సరములనుండి ఏదో విధంగా చట్టానికి వ్యతిరేకంగానూ, అనుకూలంగానూ ఆ భూములను ఖబ్జాలో పెట్టుకొన్నారు. వారిని బేదఖలు చేయడం లేదు. అలాచేయక ఏమి చేస్తున్నారంటే ఎకరానికి రు. 10/— ల సర్కారు రఖము వుంటే దానికి అయిదారు, పదంతలు వేస్తున్నారు. ఆ విధంగా తాఖీన్లు వేసి ఏదో విధంగా బేదఖలు చేయాలని చూస్తున్నారు. అయినప్పటికి వారు అప్పోసప్పో చేసి మొత్తముమీద ఖబ్జాలో వుంచుకుంటున్నారు. వారిపేర కనీసము పట్టాలు చేసినట్లయితే యీ భూమి పట్టా అయిపోయింది. నాకు బేదఖలు అయ్యే భయము లేదనే భావముతో ఎక్కువ పంట పండించే అవకాశ ముంటుంది. తావానులు కట్టిస్తున్నారు సైనికులులేకపోతే emergencyపరిస్థితులున్నాయి. రాజకీయ బాంధితులువున్నారు. సక్రమంగా పంచిపెట్టడానికి వెనుకముందు ఆడుతున్నారు. వేల లక్షల ఎకరాల భూమి వ్యవసాయ కూలీల ఆధీనంలో వుంది. పట్టాలు చేయడంలేదు. తావానులు తెస్తున్నారు. ఈ భూమి నాదని చెప్పుకునే స్థితి ప్రభుత్వం కల్పించడం లేదు. ప్రతిపక్షాలవారూ, అధికార పక్షాలవారు ప్రతిసారీ శాసన సభలో యీ విషయాన్ని తీసుకువస్తూవున్నారు. కాని మంత్రివర్గానికి చీమకుట్టినట్లుగాకూడా లేదు. అధికోత్పత్తి చేయండని ఆహార కొరతను పరిష్కరించండని చెపుతున్నారు. అధికోత్పత్తి చేయడానికి పూనుకుంటే ప్రజానీకానికే తూట్లు పొడుస్తూ తాఖీనులు వేస్తూ, బేదఖలు చేస్తూ అప్పులపాలు చేస్తూ వున్నది ప్రభుత్వం. ద్వంద్వపాలసీని మార్చుకుని యదార్థ పరిస్థితిని గమనించి యీనాడు వారికి పట్టాలు చేయడానికి ప్రభుత్వం

పూనుకోవాలి. 100 కి. 5 ఎకరాలకంటే యెక్కువ వుంటే పట్టాలు చేయాలని ప్రభుత్వం ప్రకటించింది. 5, 6 వేల మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. తహసీలు నుంచి, గిర్దావర్లకు వచ్చాయి. పటేలు పట్వారీలు, గిర్దావర్లు కలిసి 10, 15, 20, 40 వరకు యిస్తే, మీ పేర పట్టాలు వ్రాస్తాం, లేకపోతే వ్రాయం అని అంటున్నారు. గ్రామాల్లో అవినీతి పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితిని దూరం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని మనవిచేస్తున్నాను. దాదాపు ఒక లక్ష ఎకరాలభూమి, నల్గొండజిల్లాలో బావులక్రింద సేద్యం అవుతున్నది. చాలామంది ఇంజన్లతో సేద్యం చేస్తున్నారు. సుమారు 6 నుంచి 7 వేల వరకు నల్గొండ జిల్లాలో oil engines వున్నాయి. డీసెల్ ఆయిల్ తక్కువ అవడంవల్ల గ్యాస్‌నూనెతో నడుపుతున్నారు. ఈ కిరసనాయిలుకుకూడా ధర పెరిగి black market విపరీతంగా జరుగుతున్నది. నల్గొండజిల్లా, పురవట్టు గ్రామములో వెంకటేశ్వరరావు అనే అతను, నాకు 4 ఇంజన్లు వున్నాయి కిరసనాయిలు దొరకడంలేదని అప్లికేషన్ పెట్టుకున్నాడు. కలెక్టరు—certificate యిస్తాను, నీవు రాష్ట్రములో ఎక్కడైనా తెచ్చుకోవచ్చునన్నాడు. అతను హైదరాబాదుకు వచ్చాడు. Burmahshell వాళ్లను అడిగి చూచాడు. లాభంలేక పోయింది. ఆ గ్రామములోవున్న ఇంజన్లలో సగం మూలపడ్డాయి. ఎర్ర కిరసనాయిలును డీసెల్ ఆయిల్‌గా చలామణీ చేసుకుంటూ 70, 80 రూ.లు వున్నదానిని గాలను 1కి 150, 180, 200 రూ.లు వరకు అమ్ముతున్నారు. ఇదంతా సక్రమంగా పంపకం లేనందున జరుగుతున్నది. నల్గొండజిల్లాలో ప్రధానంగా బావుల క్రింద సేద్యం జరుగుతుంది. రైతులు ఆందోళన చెందుతున్నారు. నారులు ఎండిపోతున్నవి. ప్రభుత్వం తగినచర్య తీసుకోవాలి అని మనవిచేస్తున్నాను. తాలూకా సెంటర్స్‌కు 20, 30 మైళ్లు వెళ్లి ఒక డబ్బా కిరసనాయిలు తీసుకువస్తే అది 2, 3 గంటలకు మాత్రమే సరిపోతుంది. వర్షాలు పడకపోవడం, చెరువులలో నీళ్లు లేకపోవడం యిదంతా అధికోత్పత్తికి ఆటంకం పరుస్తున్నది. తెల్లగాస్‌నూనె యిండ్లలో వాడుకోడానికి యిస్తే కనీసం ఎర్రనూనెను అందించండి. రామన్నపేట తాలూకా, కూరెళ్ల అనే గ్రామములో యిదే యిక్కట్టులకు గురికావలసి వస్తున్నది. భువనగిరి వస్తే సబ్-కలెక్టరు యేదో వ్రాసిస్తే 2, 3 డబ్బాలు యిస్తారు. అది తీసుకురావడానికి 2, 3 గంటలు పడుతుంది. నల్గొండజిల్లా కలెక్టరు ప్రభుత్వంతో రాయబారాలు జరిపి గాస్‌నూనెకు ప్రిఫెరెన్స్ యిచ్చి oil engines కు ముందు ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను.

ఎరువులు సప్లయి చేసినపుడు 40 వేల టన్నులుకు జిల్లా కలెక్టరు వ్రాశారు. మాకు మొన్న 900 టన్నులు వచ్చింది అధ్యక్షా. ఈ 900 లును సమితివైజ్ పంపకం చేశారు. మాకు 6, 7 బస్తాలు యూరియా కావలసివున్నప్పుడు 2 బస్తాలు యిచ్చారు. 9 వరకు V.L.W. వ్రాయాలి. సర్‌పంచి సర్టిఫై చేయాలి. B.D.O. certify చేస్తేగాని యివ్వరు. ప్రభుత్వం యీ అవకతవకలను దూరంచేసి సరిగా యీ ఎరువులను పంపకం చేయాలి.

రైతులు తమ ధాన్యాన్ని పంటలకాలంలో అమ్ముతున్నారు. అందువల్ల వారికి గిట్టుబాటు ధర లభించడం లేదు. ఇటు కొనుక్కొని తినేవారికి తక్కువ ధరకు వస్తువులు లభించడం లేదు. ఇదంతా మధ్య దళారీల జేబుల్లోకి పోతున్నది.

అందువల్ల ప్రభుత్వం మార్కెట్టులోకి వచ్చి టోకు వ్యాపారాన్ని స్వయంగా చేస్తే, గిట్టుబాటైన ధర యిస్తే, ఉల్లాసంతో ఉత్తేజంతో ఎక్కువ పంట పండించవానికి రైతులకు అవకాశం కలుగుతుంది. తక్కువ ధరలకు కొనుక్కునేవారికి యివ్వ వచ్చును. కార్పొరేషన్ పెట్టామని అన్నారు. కార్పొరేషన్‌కు 60% యిచ్చి 40% అమ్ముకోవచ్చు అన్నారు. మేము ప్రభుత్వానికి యిచ్చిన ధాన్యానికి యింకా డబ్బు రాలేదని మొన్న భువనగిరిలో చెప్పారు. రెండు నెలలు గడచిపోయింది. ఈ అవకతవకలను పరిష్కరించుకొనుటకు ఒకటే మార్గం. ప్రభుత్వం వెంటనే టోకు వ్యాపారాన్ని చేపట్టాలి. ఇది చేయకుండా మీరెన్ని యితర పథకాలు వేసి నప్పటికినీ యీ ఆహార సమస్యను పరిష్కరించలేరు. ఈ సదవకాశం యిచ్చి నందుకు కృతజ్ఞత తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ (రామతీర్థం):—అధ్యక్షా, ఈనాడు దేశంలో ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. పూర్వం ఈ rationing విధానంలో చాలామంది వర్తకులకు అనుభవం వుంది. ఇప్పుడు rationing వస్తోందని భయంతో ఉన్నారు. Rationing ఎక్కడ అగుపడడం లేదు. రేషను అప్పుడే దాచి వేశారు. నిన్న విజయనగరం నుంచి స్నేహితులు ఉత్తరం వ్రాశారు. 4 వ తేదీ వరకు బజార్లలో బస్తా 100 రూపాయల చొప్పున వుండేది. ఇప్పుడు ఈ రేషనింగు విధానం అని పేపర్లో చూసిన తరువాత అది కూడా కన్పించడం లేదు అని చాలా మంది మిత్రులు నాకు విజయనగరం నుంచి ఉత్తరాలు వ్రాశారు. నేడు దేశంలో చూస్తే ఒక్క ధాన్యాదులే కాదు మార్కెట్టు ధరలు అన్నీకూడా అతి మిక్కిలిగా పెరిగిపోయి వున్నాయి. అందుచేతనే ధరల నిర్ణయం ఏ విధంగా చేయా లనేది చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. ఇటువంటి సమస్యలను ప్రభుత్వం ఎదుర్కో వడం చాలా కష్టతరమైన విషయం. ఈ రోజున పప్పుదినుసులే కాదు, బెల్లమే కాదు, మనుష్యులు తినవలసిన తినుబండారాల ధరలన్నీకూడా ఆకాశాన్ని అంటు తున్నాయి. ప్రభుత్వంవారు ఈ ధరలను అరికట్టడానికి ఒక మార్గము వున్నదని వ్యక్తం చేస్తున్నాను. ఎందుకంటే నా అనుభవం తెలుసు. ధరలను ఎప్పుడు అయితే control పెట్టుకొనమో అప్పుడు చాలా మటుకు బ్లాకు మార్కెట్టు జరగడం సంభ విస్తుంది. ఎందుకంటే ఒకచోట నుంచి మరొక చోటికి transfer అయ్యేటప్పటికి అనేకమైన బ్లాకుమార్కెట్లు జరుగుతున్నాయి. Permit పుచ్చుకోడానికి కొంతకాలం పడుతుంది. అదిరాబోయేసరికి కొంతకాలం, ఈ రేషనింగు తీసుకురావడానికి రెట్టింపుకు 4 రెట్టింపులు వ్యయం అయిపోతున్నది. Permit తీసుకురావడానికి రెవిన్యూ inspector లగాయితు, తహశీల్దారు లగాయితూ, రేషనింగు officer లగాయితు అందరికి ముడుపులు చెల్లించుకోవాలి. ఒకవైపు సామాన్య రైతులకు ధర గిట్టుబాటురాదు. అటు ప్రభుత్వానికి సక్రమమైన మార్గం కాదు. మధ్యవ్యక్తులే దీన్ని హస్తగతం చేస్తున్నారు కాబట్టి ఈ control system తీసివేసి కనీసం ధర 40, 50 నిర్ణయంచేసి ఈ control పద్ధతిని తీసివేసి రాష్ట్రం మొత్తంమీద మన రేషనింగు పోకుండా రాష్ట్ర నిబంధనలు చేస్తే బాగుండదు. రవాణా సౌకర్యాలు ఒక రాష్ట్రంనుండి యింకో రాష్ట్రానికి వెళ్ళకుండా control పెడితే మంచిది. మామూలుగా అన్నిజిల్లాలలో రవాణాసౌకర్యాలు కల్పిస్తారని ప్రభుత్వాన్నికోరుతున్నాను.

రెండవది దేశంలో నీటి వనర్లు కావాలి. చిన్నచిన్న ప్రాజెక్టులు ముందు తయారు చేయాలి. ఇప్పుడు పెద్ద ప్రాజెక్టులు తయారు చేస్తున్నాం అని చాలా సంతోషం. పూర్వం బ్రిటిష్ సామ్రాజ్యంలో మనకు యిటువంటి సౌకర్యాలు లేవు. కాని ఈ ప్రాజెక్టులను తయారు చేసికోవడంలో కొన్ని కష్టాలను ఎదుర్కొవడం ఏ ప్రభుత్వానికైనా కష్టమే. కాని దీన్ని సరియైన పద్ధతిలో తీసికుని రావాలంటే కొంత కాలం పడుతుంది. అంటే ఎప్పుడు అయితే ఈ పెద్దపెద్ద, చిన్నచిన్న ప్రాజెక్టులు పూర్తి అయినాయో అప్పుడు మనకు కావలసిన రేషను వచ్చి కరువు కాటకాలుపోయి దేశం సశ్యశ్యామలంగా వుండడానికి వీలు అవుతుందని నేను అభిప్రాయ పడుతున్నాను. ఈ రోజున ఈ ధరలను మాత్రం control పెట్టకపోతే సామాన్య జనం, 100, 200 తెచ్చుకునే ఉద్యోగస్తులు అనేకమైన కష్టాలకు గురి అవుతారు. కాబట్టి ఈ రేషనింగు విధానం మాత్రం రావడానికి వీలులేదు. దీన్ని అమలు చేయడానికి వీలులేదు. ఈ గడ్డు సమస్యను పరిష్కారం చేసి ఒక జిల్లా నుండి యింకో జిల్లాకు తెచ్చుకోడానికి permit యిచ్చి మన రాష్ట్రం నుంచి రేషను బయటకు పోకుండా ప్రభుత్వం కట్టుదిట్టాలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మనం ఈ ప్రాజెక్టులను తయారు చేసుకుంటే ఎటువంటి ఆహార సమస్యను అయినా ఎదుర్కొడానికి అవకాశం వుంటుంది. ఇది ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి తగు నిర్ణయాలు చేయాలని, దేశంలో ప్రజాందోళన అరికట్టించడానికి సక్రమమైన పద్ధతిలో ఒక నిర్ణయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ శెలవు తీసికొంటున్నాను.

శ్రీ జె. మల్లారెడ్డి (సుల్తానాబాద్): —అధ్యక్షా! మనం ఈ రాష్ట్రంలోని ఆహార పరిస్థితుల గురించి ఈ కొద్ది రోజుల్లో చాలాసార్లు మాట్లాడుతూవచ్చాం, గవర్నరుగారి అడ్రెస్ అయినతరువాత పూర్తిగా చర్చలలో మన ఈ ఆహార ధరలు తదితర విషయాలుకూడా ముఖ్యంగా మాట్లాడంజరిగింది. అయితే యిప్పుడు మన రాష్ట్రంలోని పరిస్థితి దృష్ట్యా యిక్కడ ఒక తీర్మానం మనముందు రూపొందించ బడ్డది. జాతీయ దృష్టితో యిక్కడ ఆతీర్మానాన్ని ఎంతవరకు ఒప్పుకోవాలి లేకపోతే దాన్ని ఖండించాలిఅనే విషయం చర్చించవలసివుంది. పంపిణీ సక్రమంగా జరగడం లేదని, prices ఎక్కువగావున్నాయి, కాబట్టి యిక్కడ మన state దాన్ని జాతీయ పద్ధతిలో ఆ trade ను చేపట్టాలని ఆ resolution లో తెలుపబడ్డది. నేను మాత్రం ఆ resolution కు విరుద్ధంగా నేను నా అభిప్రాయాన్ని ప్రకటిస్తున్నాను. ఎందుకంటే మన రాష్ట్రంలో తిండిగింజల కొరతలేదు. మనం సెంట్రల్ గవర్నమెంటు ద్వారా యితర రాష్ట్రాలకు సహాయంచేస్తున్నాం అని చెప్పబడుతోంది. అది స్పష్టమైన విషయం అయితే మన రాష్ట్రంలో తిండికొరతలేదు, తిండిగింజలు దొరకుతాయి అన్నప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం ధాన్యాన్ని చేతపట్టడం అవసరంలేదని స్పష్టంగా తేలిపోతున్నది. యింతవరకు మన అనుభవంకూడావుంది. మన రాష్ట్రంలో ఈ control పెట్టడంవల్ల రైతులు, ప్రజలు ప్రతివారు చాలా బాధపడుతున్నారనే విషయం మనందరకు తెలిసిందే. Central తొలగించనిదే మన దేశంలో కాని మన రాష్ట్రంలో కాని ప్రజలందరకు ఆహారం సక్రమ పద్ధతిలో పంపిణీ జరగదని మనకు తెలుసు. ఈ పరిస్థితులలో మన రాష్ట్రంలో ఆహారం ఎక్కువగా ఉన్నప్పుడు control పెట్టడంగాని మన రాష్ట్ర ప్రభుత్వం దీన్ని జాతీయం చేయడంగాని అవసరంలేదని అవలీలగా చెప్పడంలో సందేహంలేదు. అయితే పంపిణీ

సక్రమంగాజరుగుతుందా లేదాఅని ఆలోచించాలి. పల్లెలకు, చిన్న పట్టణాలకు సంబంధించి నంతవరకు ఆహార కొరత లేదని స్పష్టంగా చెప్పవచ్చు. ఆహార పంపిణీ సక్రమంగా జరుగుతోందని చెప్పవచ్చు. అయితే హైదరాబాదు, సికింద్రాబాదు మొదలైన జనాభా ఎక్కువగా గల పెద్ద పట్టణాలకు వచ్చేటప్పటికి ఎక్కడ అయితే తక్కువగా రైతులు వుండి అసలే ఉండకుండా అందరు శ్రామికలు ఉద్యోగస్తులు, యితర వ్యాపారంచేసికొనే వారు ఉన్నప్పుడు వారికి ఆహారం దొరుకుతుందాలేదా, యింత పెద్ద పట్టణాలకు సరియైన సమయంలో సరియైనరీతిని ఆహారం యిక్కడకు వస్తుందా లేదా అనే ప్రశ్న మనముందు వుంటుంది. దాన్ని ఆలోచించినప్పుడు యిక్కడ సరియైన పద్ధతిలో పంపిణీ జరుగకపోవచ్చు అనుకోవడంలో. కూడా సందేహంలేదు. ఎందుకంటే రైతాంగం నుంచి యిక్కడకు రావలసిఉంటుంది. రైతాంగం నుంచి యిక్కడకు ఆహారం రావలసినప్పుడు రైతుల చేతినుంచి city కి చేరుకొనేసరికి ఎందరోచేతులనుంచి తిండిగింజలు రావలసివుంటుంది. కాబట్టి వారు అవస్థపడడం సహజం. దీన్ని ప్రభుత్వం control చేయాలని ధరలు ఎక్కువగా పెరుగకుండా చూడాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మన Food Corporation కానివ్వండి మన ప్రభుత్వం కానివ్వండి ఆహార పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు ప్రకటలను చేయాలి. అంతేకాక దేశంలో ఆహార కొరత యేర్పడుతుంది, యేర్పడుతుంది అంటే అది జిల్లాకు మార్కెట్టు అయిపోతుంది. తరువాత ఎక్కడెక్కడ ఎంత ధాన్యంవుందో ఆహార పరిస్థితి ఎట్లావుందో అని ప్రకటనలు ప్రతివారం చేయాలని మనవి చేస్తున్నాను. ఆహార పరిస్థితి గురించి ప్రకటనలు తరచుగా చేయాలి. ఒక్క తిండిగింజల గురించేకాదు. కిరసనాయిలు గురించి డీసిల్ ఆయిల్ గురించి, ఈమధ్య యేర్పడ్డ సంక్షోభం చాలా చెడ్డగావుంది. కిరసనాయిలు ఏకారణాలవల్ల వచ్చుటలేదో రైతులకుగాని, ప్రజలకు గాని, city లో ఉన్నవారికిగాని తెలియడంలేదు. కాని ప్రభుత్వం మాత్రం ఒక స్పష్టమైన ప్రకటనచేసిన పాపాన పోలేదు. డీసిల్ ఆయిల్ గురించికూడా అటువంటి సంక్షోభం జరుగుతూవుంది. కాబట్టి ఏ కారణాలవల్ల ఏవస్తువులు దొరకడంలేదో ఒక స్పష్టమైన ప్రకటన చేయవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను. యిక ఈ resolution లో ఒక విషయం వారు చెపుతున్నారు. ఏమిటి అంటే గవర్నమెంటు institutions కానివ్వండి, Industrial institutions కానివ్వండి, క్వాసీ గవర్నమెంటు institutions కానివ్వండి యీ పెద్దపెద్ద సంస్థలవారు చాలా బాధలు పడుతున్నారు. వాళ్ళకు ఒక పంపిణీ పద్ధతిలో Fair Price Shop యేర్పాటు చేసికోడానికి వారిని compel చేయాలన్నారు.

సిటీలో పంపిణీ చేయవలసి వచ్చినప్పుడు అయా సంస్థలు కోరినప్పుడే—కంపల్షన్ కొరకు నేనూ ఒప్పుకోనుగాని ప్రభుత్వానికి ఒక సలహా ఏమిటంటే—వారిని కంపెల్ చేయకుండా, వారు కోరినట్లయితే మాత్రం తప్పకుండా fair price shops ను ఏర్పాటు చేసుకోమని చెప్పి మనం వారికి ధాన్యం సరఫరా చేయించే పద్ధతి ఏర్పాటు చేస్తే బాగుంటుందని నేను కూడా భావిస్తున్నాను. ఇకపోతే ధరలు బాగా ఎక్కువ అవుతున్నాయనే విషయం. వ్యవసాయం చేయనటువంటి ప్రజలలో పంపిణీ జరుగ వలసి వుంది. రైతులు కూడా యిందులో కలసి వుంటారనుకోండి. రైతులు తమకు కావలసిన సామగ్రిని, తిండి గింజలను తాము వుంచుకోనంతవరకు ఇతరులకు అమ్మరు. అయితే ఈ ధరలు బాగా పెరుగుతున్నాయని ఒకవైపు మనం వాదన చేస్తున్నాం

అది వాస్తవమైన విషయమే. రైతు దృష్టితో చూసినప్పుడు ధరలు తక్కువ అని చెబుతాడు. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకూ యిప్పుడు రైతులకు యిచ్చే ధరలు సరిఅయిన పద్ధతిలో వున్నవా ? ఎక్కువ వున్నవా ? తక్కువ వున్నవా అని ఆలోచిస్తే రైతులకు సరైన ధర లేదు అనే చెప్పవలసి వస్తుంది. బ్లాక్ మార్కెట్టై కానివ్వండి, యితర రాష్ట్రాలకు దొంగ రవాణాలద్వారా పోయిన ధరలు మినహాయిస్తే మిగతా ధరలు రైతులకు అందుబాటులో లేవని చెప్పవలసి వస్తుంది. రైతులకు అందుబాటులో ఎందుకు లేదు అని ఆలోచిస్తే రైతులకు కావలసిన పనిముట్లు ఏవైతే వున్నవో—సిమెంటే కానివ్వండి, ఇనుమే కానివ్వండి, కర్రనే కానివ్వండి, డీజిలు ఆయిలే కానివ్వండి, ట్రాక్టరు సామానులు, ఇంజన్ సామానులే కానివ్వండి—వీటిని సరసమైన, సరైన ధరకు వారికి దొరకడం లేదు. ఆ కారణంగా వారు పండించిన వస్తువులకు విలువ ఎక్కువ కావాలని వారు ప్రయత్నం చేస్తూనే వుంటారు. అటువంటప్పుడు అది వారి న్యాయమైన హక్కు. ఈ విధంగా వారికి సరైన ధరలకు వస్తువులను పంపిణీ చేయకుండా రైతు అడిగినంత ధర యిస్తూవుంటే శ్రామికులకు, రైతులు కానటువంటి వాళ్ళకు ధరలు బాగా యిబ్బంది అయిపోతూ వుంటాయి. ఈ ప్రశ్న మన రాష్ట్రంలోనే మన దేశంలో ఉద్భవించింది కాదు. ఇటీవల అమెరికా దేశంలో కూడా యిటువంటి ప్రశ్నే ఉద్భవించింది. అమెరికా అంత సౌభాగ్యవంతమైన దేశం అయినప్పటికీ కూడా ప్రెసిడెంటు జాన్సన్‌గారు రైతులకు ధరలు ఎక్కువ యివ్వవలసిన పరిస్థితి ఏర్పడగానే వారు ఒక సూచన చేశారు. వారు Agricultural Secretariat కు ఒక ఉత్తరం ప్రత్యేకంగా వ్రాశారు. ఏమనంటే ధరలు పెరిగి పోతున్నవి ; నేను ఆలోచించినంతవరకూ రైతులకు సరైన ధరలకు పనిముట్లు యిప్పించడం జరగడం లేదు అని వారు చెప్పారు. రైతులకు కావలసిన పనిముట్లను తక్కువ ధరకు అందజేస్తే ధరలు అదుపులో వుంటాయని వారు చెప్పడం జరిగింది. ఇది సత్యమైన విషయం. ఈ విషయం అందరు ఒప్పుకోగలిగినటువంటి విషయం కాబట్టి మొదట ప్రభుత్వం చేయవలసిన పని, రైతులకు కావలసినటువంటి సామగ్రిని, పనిముట్లను, నూనెలను సరైన ధరకు యిప్పించే ఆలోచన చేయాలి. మరొక విషయం. ఈ ధరలు పెరిగిపోవడానికి కారణం వున్న ధరలు, కనీసమైన ధరలు ఒక్కసారి ఇరవై, ముప్పై రూపాయలవరకూ పెరిగిపోవడానికి కారణం ఏమిటంటే, పక్క రాష్ట్రాలకు దొంగ రవాణాలు పంటకాలం కాగానే జరుగుతున్నాయి. వాటిని అదుపులో పెట్టడం లేదా అని, చెక్‌పోస్టులు పెట్టినాము ; చెక్‌పోస్టులద్వారా చాలా కేసులు డిటెక్టు అయినాయి, వారికి శిక్షలు వేస్తున్నాం అని కూడా చెప్పినారు. అది న్యాయమైన విషయమే. ఇంకా శిక్షలు బాగా వెయ్యాలి ; యింకా చెక్‌పోస్టులు ఎక్కువ చేయాలి. కాని ప్రక్క ప్రభుత్వం వారిని మనం అడగకూడదా అని. ఇంత దొంగ రవాణా జరుగుతూ వుంటే వారు మనకు సహకారం యిస్తున్నారా, లేదా ? ప్రక్క ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయి; వారి సహకారం ఎంతవరకూ లభిస్తున్నది అని మనం అడగవలసిన అవసరం, తెలుసుకోవలసిన అవసరం ఎంతో వుంది. ఈ ప్రక్క రాష్ట్రాలు కూడా ఈ ధరలను అదుపులో పెడుతున్నారా, లేదా అనేది తెలుసుకోవలసిన అవసరం మనకు ఎంతో వుంది. ఎందుకంటే ఈ మధ్యనే—మనం Food Corporation వారికి తెలుసు బాగా—ఈ మేజ్ గురించినటువంటి Permits యిస్తున్నారు. ఆ permits ద్వారా ఏ మొక్క జొన్నపంట, అయితే పక్క రాష్ట్రమైన

మహారాష్ట్రకు పోతున్నదో దానికి యిక్కడ ధరకూ, అక్కడ ధరకూ పది, పదిహేను రూపాయలువరకూ తేడా వుంటుంది బస్తాకు. పదిహేను రూపాయలు తక్కువ అని అంటున్నారు వెనుకనుంచి నా మిత్రులు. ఇరవై ఇరవై అయిదు రూపాయల వరకూ కూడా పోతూవుంది. ఐతే మన పొరుగు రాష్ట్రంలో ఆ ధర, ఈ రాష్ట్రంలో ఎక్కువ ధర గిట్టుబాటు అవుతూ వుంది. ఏ కారణాలచేత అది జరుగుతోంది? ప్రక్క రాష్ట్రాలవారిని మనం ఎప్పుడైనా సంప్రదించడం జరిగిందా ? లేదా?

ఫుడ్ క్రైసిస్ వున్నప్పుడు మన దేశంలో ఉన్నటువంటి పరిస్థితులను మనం అదుపులో పెట్టాలనుకున్నప్పుడు ఆ ప్రక్క రాష్ట్రాలు ఏమి చేస్తున్నాయి? వారు అదుపులో పెట్టడం ఎందుకు జరగడంలేదు. వారు శాసనాలు ఎందుకు చేయడంలేదు అనేది మనం సంప్రదించడం తప్పక జరగాలని నేను మనవి చేస్తున్నాను. మరొక విషయం ఈ చెక్‌పోస్టుల గురించిన విషయం. ఈ చెక్-పోస్టులను పంటకాలంలోనే కాకుండా సంవత్సరం పొడవునా—60, 67 వరకూ ఉన్నట్టు చెప్పారు; ఈ అరవై, అరవై ఏడే కాకుండా చాలా ఎక్కువ చెక్-పోస్టులు—ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతో వుంది. అరవై ఏడు చెక్-పోస్టులు అయితే సరిపోవని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే మన రాష్ట్రం చాలా పెద్ద రాష్ట్రం. తీరం పెద్దగా ఉంది. అటువంటి పరిస్థితులలో చెక్-పోస్టులు ఎక్కువ చేయాలనేది మనవిచేయడం జరుగుతోంది. ఇంతవరకూ పంటలు బాగానే ఉండినవి. గత సంవత్సరం, అంతకుముందు సంవత్సరాలలోకూడా పంటలు బాగున్నప్పటికీకూడా ఈ నాడు మనం క్రైసిస్ అంటున్నాం. క్రైసిస్ అనేదానికన్నా ధరలు అదుపులో పెట్టలేక పోతున్నాం అంటే సరిపోతుంది. ఈ నాడు ఫుడ్ క్రైసిస్‌కాని, క్షామముగాని లేదు. ఈసారి పరిస్థితులు చాలా చెడ్డగా ఉంటున్నాయని ప్రభుత్వంకూడా కొంతవరకూ అనుకుంటున్నది. నాదికూడా అదే భావన. ఎందుకొరకంటే వర్షాలు ఆలస్యంగా పడ్డాయి. వర్షాలకన్నా ముఖ్యం ఈ సారి ఫెర్టిలైజర్సు పూర్తిగా లేవు. వర్షాలు వున్నా సకాలంలో విత్తనాలను పెట్టినా ఫెర్టిలైజర్సు లేకపోతే మనం ఏమీ చేయలేము. పంటలు వాటంతట అవే సహజంగా దిగజారిపోతూ వుంటాయి. ఆ పరిస్థితులలో ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది? దీనిగురించి సెంట్రలు గవర్నమెంటు వారికి అప్పుడే చెప్పినాము అని అంటున్నారు. ముఖ్య మంత్రిగారుకూడా నిన్ననే మన హౌస్‌ముందర చెప్పారు — తప్పకుండా జరుగుతుందీ, అని ఈ ఫెర్టిలైజర్సు గురించిన శ్రద్ధ ఎక్కువ తీసుకోవలసిన అవసరం ఎంతో ఉంది. వచ్చే సంవత్సరం పంటలు తక్కువ అయిపోతే రాష్ట్రంలో యిబ్బంది ఏర్పడవచ్చు. ఈవేళ అటువంటి పరిస్థితి లేదు, కాని రేపు ఏర్పడే సూచనలు వుంటే ఆ దృష్టితో యిప్పటినుంచీ చర్యలు గైకొనడం అవసరం అవుతుంది. ఈ మొక్కజొన్నలైనా, యితర పర్మిట్సు అయినా బాహాటంగా మనం యిచ్చి యితర చోట్లకు పంపించడం, లేక తక్కువ తక్కువ పర్మిట్సు యిస్తూ మెల్లమెల్లగా మన పరిస్థితులను గమనించి రాష్ట్రంలో ఎంతవరకూ కొరత వుంటుందీ, ఎంతవరకూ మనం సఫిషియంటుగా వుంటాముఅని ఆలోచనకూడా ఫుడ్ కార్పొరేషన్ వారు యిప్పటినుంచీ చేసుకోవాలనీ సూచన చేస్తున్నాను. మరి సెంట్రల్ గవర్నమెంటువారికి మనం ప్రతి సంవత్సరం యిచ్చేంత ధాన్యంకూడా ఈ సారి యివ్వక పోవచ్చు. ఈ పరిస్థితులు అన్నీకూడా మనం వారికి సమగ్రంగా చెప్పవలసిన

సమయం యిదేననికూడా నేను భావిస్తున్నాను. అయితే ఇక వ్యాపారం ఎట్లాజరగాలి? ఈ హైదరాబాదు సిటీకి సంబంధించినంతవరకూ తిండి గింజలకు ఎలాంటి కంట్రోల్సు వుండకూడదు. ఫేర్‌ప్రైస్ షాపులు తప్పనిసరిగా అవసరం. దానితోపాటు ప్రయివేటు వ్యాపారంకూడా తప్పనిసరిగా అనుమతి యివ్వడంలో అభ్యంతరం వుండదు. మనం ప్రయివేటు వ్యాపారం చేయనంతవరకూ ఇంత పెద్ద సిటీలో కేవలం ఫేర్‌ప్రైజ్ షాపులద్వారా మనం కంట్రోలు చేద్దామనే విషయం అసంభవం, అనవసరంకూడాను. అయితే కొంచెంకొంచెంగా ఒకవైపు ఫేర్‌ప్రైజు షాపులు పెట్టాలి, తరువాత ఫ్రీ ట్రేడ్‌నుకూడా పెట్టాలని మనవిచేస్తున్నాను. అవసరంఅయిన చోట్ల, నేను మనవి చేసినట్లు గవర్నమెంటు ఇన్‌స్టిట్యూషన్సు కోరినట్లయితే, వారు కోరినట్లయితేనే, కంపల్లను అవసరం లేదని అనుకుంటేనే—వారికి మాత్రం ఫేర్‌ప్రైజు షాపులద్వారా యివ్వాలి. ఇక పోతే తిండిగింజల మిగులు రాష్ట్రం అయిన మన రాష్ట్రంలో ఈ గ్యాస్‌నూనె విషయమే కానివ్వండి, షుగర్ విషయమే కానివ్వండి, డీజిల్ ఆయిల్ విషయమే కానివ్వండి సమగ్రంగా పరిశీలన ఎప్పటికప్పుడు చేస్తూ, ఎంత కోటా వస్తుంది, ఎంతవరకూ అవసరం వుంది, ఎంతవరకూ పల్లెటూళ్ళకు పోవాలి, ఎంతవరకు పట్టణాలలో వుండాలి అని పరిశీలనచేస్తూ ఎప్పటికప్పుడు దాన్నిగురించి ప్రకటనలు చేస్తూ అవసరం అయితే అందరికీ రేషనుద్వారాకూడా అందజేసే స్థితిలో ప్రభుత్వం వుండాలనికూడా సూచన చేస్తున్నాను. మరొక విషయము, అధ్యక్షా, మరి fertilizers దొరకడంలేదు అని ఒకవైపు మనము ఆలోచనకు వచ్చినప్పుడు, మరి రైతులను వారి compost ద్వారా ఎరువులను తయారు చేసుకోవాలని చెప్పడం జరుగుతుంది. దాన్నిగురించి ఏమాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదు. Vil ge Level Workers ను మనము పెట్టినాము, కాని వారిద్వారా ఏమిపని జరగడం లేదు. వారిని ఇక తీసివేస్తే బాగుంటుందేమోఅని అనుకొంటాను. ఇదిగో ఇన్ని pits పెట్టినాము అని లెక్కలు పెట్టేదానికన్నా, ఆ pits ను పూర్చించడం మంచిది. ఆ pits అట్లేఉంటే కొంత భూమికూడా నష్టం అవుతుందేమో. అయితే fertilizers ఒకవైపు దొరకడంలేదు అనడం జరుగుతున్నది. మన రాష్ట్రంలో పురాతన పద్ధతులలో మనము ఏదైతే ఎరువులు తయారు చేసుకొంటున్నామో దాన్నిగురించి నిర్లక్ష్యం చాలా ఎక్కువగా ఉన్నది. ప్రభుత్వము దానిగురించి చర్యలు ఏమీ తీసుకోవడం లేదు. Fertilizers వస్తే చేస్తాము, రాకపోతే తిండి గింజలు తక్కువ అయిపోతాయి, మరీ క్లిష్ట పరిస్థితి ఏర్పడుతుందని చెప్పడం జరుగుతుంది. మరి పురాతన పద్ధతులలో అదికూడా అవసరమయిన పద్ధతులలో, వారు ఎరువులు తయారు చేసుకొనేవారు. ఈ మధ్య fertilizers తెచ్చి రైతును అది మరచేటట్లు చేసినారు. మరీ ఆ పద్ధతిన చేతబట్టి, రాష్ట్రమంతటాకూడా ఆ విధంగా రైతులు ఎరువులను తయారుచేసే ఏర్పాటు చేయవలెనని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri C. Madhava Reddy (*Boath*) :—On a point of submission, Sir. This motion which we are discussing has be come more or less a dilatory one, because we are discussing it again and again. In view of the fact that yesterday also we discussed rationing and previously in the debate on the Governor's Address also we discussed it and disposed of certain cut motions, I do not think any useful purpose will be served if we continue the discussion on this resolution. So, if you permit me

I would move the colsure motion or I would request you to close the debate. The Chief Ministers' Conference is taking place today and tomorrow at Delhi and they are going to take policy decisions on the national food policy. So, to discuss that policy now today, I think will not serve any purpose.

Mr. Deputy Speaker :—It is for the House to decide. I do not have any objection. But the withdrawal of the resolution has to come from one who has moved it. Closure could be there or any other thing could be there. But as per rules, withdrawal should come from the mover of the resolution. I think it would not be consistent for us at this stage to say whether it is dilatory or not. I suppose continuity is there. They have got more additions to make, some other suggestions to give. It is a continuity of the same speech. Well Mr. Baga Reddy gave more information about land reforms and other things.

Sri C. Madhava Reddy :—After the decision of the conference is known, we can discuss the same issue.

Mr. Deputy Speaker :—Another resolution may come up.

Sri P. V. Narasimha Rao :—I do not think we should decide about its dilatoriness. Of course, it is open to the House to take any decision, as it likes. Particularly in a matter like food, there can be any amout of discussion at any time. There is always something more to be said. So, we need not move a closure. We shall leave it to the House.

Mr. Deputy Speaker :—If any one moves, then it goes to the House.

Sri C. Madhava Reddy:—I only made a submission with your permission.

శ్రీ పి. వి. శివయ్య (వినుకొండ):—అధ్యక్షా, ఈఆహారసమస్య విషయంలో తీర్మానంలో సూచించబడినటువంటి విషయాలన్నిటితోటి ఏకీభవిస్తున్నాను. పెద్దగా రాష్ట్రంమొత్తంమీద ఉండేటటువంటి విషయాలుగాని, అసలు సమస్యలో ఉండేటటువంటి general విషయాలజోలికిగాని అట్టేపోను. అవి చాలామంది సోదరులు చెప్పారు. అయితే ఒక్క విషయము, నేను దాదాపు రాయలసీమనుంచి వచ్చిన సోదరులలాగా రాయలసీమలో ఏతాలూకాకంటెకూడా తక్కువస్థితిలో ఉండేటటువంటి బీదతాలూకా వినుకొండ నానియోజకవర్గంగురించి మనవిచేస్తున్నాను. ఇది surplus జిల్లా అవి అనుకొనబడేటటువంటి గుంటూరుజిల్లాలో deficit తాలూకాగాఉన్నది. అందులోనూ వది నెల్లూరు, కర్నూలు జిల్లాలకు border లో ఉండేటటువంటిది. ఇక్కడ తిండి మాత్రం దొరకదు. కాని, నెల్లూరుజిల్లాకు, కర్నూలుజిల్లాకు దొంగదారిన పోయేటటు ఇంటి ధాన్యం అంతా ఈదారినే వెళ్ళుతుంది. Check posts ఏవోపెట్టినామనిఅన్నారు, 67. మాకు 2 check posts ఉన్నాయి. ఈ check posts లోమాత్రం ఏ article గాని, లారీగాని Check చేయబడడంలేదు. ఈలారీలు వచ్చినట్లు ఊరిలోనేఆగుతాయి. ఊరిలోనే అన్నిఏర్పాట్లు జరిగిపోతున్నాయి. Check post లో

Check చేయకుండా వెళ్ళిపోతున్నాయి. లారీకి 50 రూపాయలు చొప్పున మామూళ్లు ఇచ్చుకొంటూ ఇక్కడనే settle అవుతున్నాయి. అందులో 10 రూపాయలు broker తీసుకొంటున్నాడు; 40 రూపాయలు ఉద్యోగస్తుడు తీసుకొంటున్నాడు. లారీలుమాత్రం వెళ్ళిపోతున్నాయి. ఇది ఒక chronic deficit. తాలూకా, నీటివనరులు అట్టేలేవు. ఉన్నవికూడా అమలులోకి వచ్చినవిలేవు. పూర్వంఉన్నటువంటి నీటివనరులన్నీ సికస్తు అయిపోయినాయి. సికస్తుఅయిపోయినటువంటి వాటిని British ప్రభుత్వము మరమ్మతు చేయలేదు. Congress ప్రభుత్వమువచ్చినా, అవి అట్లాగేఉన్నాయి. ఎప్పుడో political project అని కట్టిన కల్లేరుప్రాజెక్టు రెండులక్షల estimate వేసి, 7 లక్షలు ఖర్చుపెట్టి కట్టిన కల్లేరుప్రాజెక్టు ఎకరం అదనంగా సాగుఅవడంలేదు, చిట్టెడు గింజలు అదనంగా పండడంలేదు. ఆప్రాజెక్టుకూడా నిరుడు వరదలకు అంతాకూడా కొట్టుకొనిపోయింది. ఎక్కడైనా చెరువో, నీటివనరో, వాగో ఉంటె దానికి కాస్త అడ్డముకట్టమని అడిగేటట్లయితే, నాగార్జునసాగర్ వస్తున్నది, అందాకా ఆగమని అట్టేపెడుతున్నారు. ఇది మామూలుగా జరుగుతున్నది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద సగమో, మూడవవంతో వచ్చేస్తుంది. మిగిలిన రెండువంతుల ప్రాంత మునకు ఈనాగార్జునసాగర్ప్రాజెక్టు అసలుపోదు. అదిఎప్పుడైనా రానివ్వండి, 10 ఏళ్లకు రానివ్వండి. ఇదివరకు ఒకసారి సంజీవరెడ్డిగారు పదేళ్లదాకా first stage పూర్తిఅవుతుందని నమ్మకం ఏమున్నదన్నారు. అందువల్ల ఎప్పటికైనా రానివ్వండి, వచ్చినప్పుడు అయినా దానిమూలంగా serve కానటువంటి ప్రాంతము ఉన్నది. ఆప్రాంతములో కొండవాగులు, చిన్నచిన్నఏర్లు ఇటువంటివన్నీ, వాటిని harness చేసి ఏదో minor irrigation, medium irrigation projects కట్టమని petition పెట్టితే 2 నెలలు, 3 నెలలు, 4 నెలలు, 5 నెలలు, 6 నెలలు ఆవిధంగా దానిని పడేస్తారు. ఈగూళ్లు ఉంటాయి. ఏడాదిగూడు, 2 ఏళ్లగూడు, మూడేళ్లగూడు మరి వాటిలో తోసేస్తారేమో. అవి ఎక్కడ తోస్తున్నారోగాని బయటికిరావడంలేదు, నాబోటివాడు కాస్త touting చేసి ఆకాగితము బయటికిపంపించినా అది అటుతిరిగి, ఇటుతిరిగి ధర్మసందేహాలన్నీపెట్టి పంపిస్తారు. కంద్రిక అనే ఊరుఉన్నది. ఆఊరు ప్రక్కన అడవివాగు ఒకటిఉన్నది. ఆవాగుకు అడ్డము కట్టమని అన్నారు. వాళ్లు ప్రత్యేకంగా ప్రయత్నంచేసి ఆప్రాంతమంతా levels తీసుకొని ఈచెరువు ఇక్కడనుంచి ఇక్కడకువెయ్యాలి ఇంతనీరువస్తుంది, ఇన్నిఎకరాలు సాగుఅవుతుంది, demarcation నంబర్లతోసహా సర్వేతయారుచేసి fully work out చేసి తీసుకువచ్చియిస్తే ఆ petition ను consideration లోకి తీసుకొని estimates తయారుచేసేదానికి, ఇప్పటికి 6 నెలలుపట్టింది. ధర్మసందేహాలుపెట్టి, లక్షరూపాయలకుమించితే development levy అదేదోకట్టాలని, కాబట్టి ఈలోపలనే అదిచేయాలని, ఇదిచేయాలని, 75 వేలలోపల estimates వేసేటట్లయితే, ఆయకట్టుకు సరిపోదు. ఆయకట్టు తక్కువఅవుతుంది, ఖర్చుఎక్కువఅవుతుంది, రిటరన్సు సరిగారావు, ఇదివిట్లా అని ధర్మసందేహంవచ్చి అమీతుమీ తేల్చలేదు. ఆరునెలలయినది. ఈవిధమైన అసత్యం డిపార్టుమెంటుపైపునుంచి ఉంటోంది. ఏదోవిధంగా ఆతాలూకాకు తిండిపంపించాలి, అన్నిచోట్లకు పంపించవలసినదేగాని కర్మంకాలి సర్ప్లస్ ఏరియాలోని జనానికే తిండి పెట్టాల్సినపరిస్థితి ఏర్పడినపుడు డెఫిసిట్ ఏరియాలోని ప్రజలకు తిండిపెడతారని నమ్మకంలేకుండాఉంది. అయినా ఒకవిషయం. ఫుడ్ జోన్సు అని ఏర్పాటుచేశారు.

అవిఉండాల్సినదే. అయితే యింకా ప్రెపద్రోగా, పెద్దగా ఫుడ్ మినిస్టరుగారు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌కు ఒకటే జోన్ ఉండాలన్నారు. అసలు ఫెర్టిలైజర్సు పంపితే పంపించండి, ధాన్యపంపేదిలేదు అని చెప్పాలన్నారు. వప్పుకుందాము. ఐతే విషయంఅదికాదు. ఇప్పుడు గుంటూరుజిల్లా సర్‌ప్లస్‌జిల్లా అన్నారు. కాని అందులో సగం వరిపండని మెట్టప్రాంతం. అయినా దానిని నెల్లూరుతో క్లబ్‌చేసి గుంటూరునుంచి నెల్లూరు తరలించే కార్యక్రమంపెట్టారు. ఏమైనప్పటికి మాజిల్లా అవసరాలకుపోను మిగతాది ఎక్స్‌పోర్టుచేయడానికి పర్మిట్సు ఇస్తామన్నారు. అయితే జిల్లా అవసరాలు అన్నప్పుడు వినుకొండకు సరిపోయినంత పంపిస్తున్నారా? నిరుడు నేను వర్తకులతో ప్రభుత్వఉద్యోగస్తులతో కూర్చొని, అక్కడకు వచ్చినధాన్యం పంపిణీచేయడంఎలా, ఏధరకుచేయాలి అనేది చూశాము. నాలుగురోజులు కూర్చొని చూసినతరువాత అనిపించిందేమిటంటే— యీపాపము నాకుకూడ అంటకడతారని పది పదిహేను రోజులయిన తరువాత నాకు సంబంధంలేదని మానివేయవలసివచ్చింది. అక్కడ్లు 54, 55 అమ్మవలసినవి క్వింటల్ రు. 70 చొ॥ న కిలో 71 న.పై.లకు కనీసం లెక్కవేసి రెండుమూడు పైసలు లాభం చూపించి కిలో 74, 75, పైసలకు అమ్మేట్లుగా లెక్కలు చూపిస్తారు. అదేమిటని అడిగిడే అక్కడ సరుకు ఇవ్వడం లేదంటున్నారు. అక్కడ సప్లై అఫీసర్సు మిల్సునుంచి సరుకు ఇప్పించడం లేదంటున్నారు. మిల్లువానికి extra rate ఇవ్వవలసి వచ్చింది అంటున్నారు. అక్కడవుండే సప్లై ఆఫీసరుకు మామూలు యిస్తే తప్ప మిల్లునుంచి సరుకు యిప్పించడం లేదు అంటున్నారు. Extra rate ఇచ్చి కంట్రోలురేటుకు బిల్లు వ్రాసి తెస్తున్నాము; అందుకు మాకు ఈ ఖర్చులు అవుతున్నాయి అంటున్నారు. అటువంటప్పుడు ఆ ఉద్యోగస్థుడు లంచం పుచ్చుకున్నాడో లేదో నేను ఎక్కడ ఎంక్వయిరీ చేయగలను? మిల్లువాడు అదనంగా పుచ్చుకున్నాడో లేదో ఎంక్వయిరీ చేయడం నాకు ఎట్లా సాధ్యం అవుతుంది? అందువల్ల ఒకసారి ఇది బాధగా ఉందనీ కలెక్టరును, D.S.O. ను met అవ్వాలని వెళ్లాను. వారు చెప్పింది—మేము సప్లై చేయాలంటే తవుడు, చిట్టు, రాళ్లు, మట్టి, దుమ్ము మొదటి పాలిష్‌కూడ లేకుండ షెల్లర్ రైస్ తప్ప మిగతాది సప్లై చేయలేము, దాళవా సరుకు తప్ప సప్లై చేయలేము అంటారు. మా వైపు దాళవా పంట తినరు. లేకపోతే బంగారు తీగలో ఇంకేదో 90 పైసలకో ఎంతకో పంపిస్తాము అంటారు. అయినా ఒకటి రెండు లారీస్ పంపుతారు. ఇంతకన్న చేతకాదు, ప్రొక్యూర్ చేయలేము, పెద్దపెద్ద ఆసామీలవద్దకు పోలేము. మా అక్కౌంటుమీద, పర్మిట్ మీద పంపమంటే ఇంతకంటె మాకుచేతకాదు అని కలెక్టరు లెవెల్‌లో డి.యస్.ఒ. లెవెల్ లో చెబుతుంటే నాబోటివాడు ఏమి చేయాలో తెలియుటలేదు. అందువల్ల దానితో నాకు సంబంధం లేదని వదిలివేయవలసి వచ్చింది. వారు చెప్పింది—మీ యిష్టం వచ్చిన చోటికిపోండి, గిట్టిన ధరకు తెచ్చుకోండి, మీ యిష్టం వచ్చిన ధరకు అమ్ముకోండి, వే పర్మిట్సు ఇస్తాము—అన్నారు. దొంగ మార్కెటులో అధిక లాభాలకోసం అమ్మితే అది కొని తెచ్చుకునేందుకు వే పర్మిట్ ఇస్తారట. ఏ ధరకైనా సరే ఎట్లాగైనా సరే ధారకం పోయే ఏర్పాటు ఉంటే చాలు అనే పరిస్థితి. మరొక విషయం తెనాలి సరుకు గుంటూరుకు కేటాయించారు. వినుకొండనుంచి రేపల్లె పోవాలి. ఎందుకుపోవాలి? అదనంగా 50 మైళ్లు. ఈ అదనపు ఖర్చు అంతా మా నెత్తిన పడాలి. ఈ పరిస్థి

తులలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. మా ఊరిలో చేసిపోయిన ఉద్యోగులు చెరువు క్రింద పండిన సన్న బియ్యం తిని మెత్తగా బొర్రలు పెంచుకొని వారు అక్కడ ఉన్న కాలములో బాగా సంపాదించి చివరిటైములో ఇరవై వేలు ముప్పయి వేలు బ్యాంక్సులో వేసుకున్నవారిమీద రిపోర్టు చేస్తే అవి అలా ఉండగా తంతే గారెల బుట్టలో పడినట్లు అక్కడనుంచి తాసిల్దారుగానో బి.డి.ఓ.గానో తెనాలి తాలూకాకో రేపల్లె తాలూకాకో పోయి అక్కడ గ్రైయిన్ పర్చేజింగ్ ఆఫీసర్సు, సప్లయి ఆఫీసర్సు అయినారు. ఆ విధంగా హుండీలకు హుండీలు మూటలు కట్టే ఉద్యోగాలలోకి వెళ్లారు. ఇక అక్కడ కూర్చుని వారు మా తాలూకాగురించి చెబుతుంటారు. ఆ తాలూకావారు బియ్యం తింటారా, జొన్నలు సజ్జలు పంపితే చాలు, బియ్యము ఎందుకు అన్నారు. అయినా సరే మా ప్రజలకు పంపే గ్యారంటీ యిస్తే ఆ చెరువుల క్రింద పండే బియ్యముతో సరిపుచ్చుకోవచ్చు ననుకున్నాం. అదీలేదు. జొన్నలు, సజ్జలు పొలముమీద కంకిపొలముమీద ఉండగానే రు 56, 57 ఆఫర్‌చేసి కళ్ల ముందునుంచే కొలుచుకువెళ్లారు. నిన్న బలరామరెడ్డిగారు చెప్పారు — మిలెట్సుమీద, పల్సెస్‌మీద సరిహద్దులు లేవు, ఎక్కడకైనా తీసుకువెళ్లవచ్చును అన్నారు. అందువలన మొత్తము తాలూకాలోఉండే మిలెట్సు అంతటినీ ఊడ్చుకు వెళ్లిపోయారు. అలాంటి పరిస్థితులలో మామూలుగా కార్తీకమాసం కరువు అనేదానికి నిన్నటిబట్టి నిత్య కరువు అయిన పరిస్థితి ఏర్పడింది. మిల్లెట్స్ అయినా, నికరమైన ధరకు మనకు అందించే గ్యారంటీ ప్రభుత్వం చేస్తుందా అంటే లేదు. బియ్యం మీరు తినేవారా, అని ఉద్యోగస్థులు మమ్మలను ఎగతాళి చేస్తున్నారు. మంచి బియ్యం తినగలము. పండినవిగాని, బైటనుండి వచ్చినవిగాని మంచి బియ్యం బాగానే తినేవారు ఉన్నారు. అడవులలో చెట్టుకొట్టుకొనో, కొండలలో రాళ్లుకొట్టుకొనో, మిల్లులలో చిన్నచిన్నవాటిల్లో పనులు చేసుకొనో బ్రతికేవారు ప్రతివారు ప్రొద్దున్నే లేచి పొట్టచేత బట్టుకొని వెళ్లవలసిన అగత్యం అవసరం ఏర్పడినపుడు—యీనాడు ప్రతివారు జీవితం యొక్క తొందరనుబట్టి, తిండి వ్యవహారంకూడ తొందరగా నడిచిపోవాలనే అభిప్రాయంతో-తొక్కుకోవటం, కడుక్కోవటం, పొయిమీద పెట్టటం, ఉడకబెట్టటం, ఇంత పెద్ద కార్యక్రమం ఎవరు చేస్తారని చెప్పి — ప్రతివారు బియ్యం తినే పరిస్థితి పట్టణాలలో, చిన్న బస్తీలలో ఏర్పడింది. అందువల్ల బియ్యంయొక్క గిరాకి అవసరం యీనాడు నిజానికి ఎక్కువ అయింది. మిల్లెట్స్‌కు బియ్యానికి కాంట్రాక్టు పెట్టి, మిల్లెట్స్ తినేవారికి బియ్యం ఎందుకు అనిచెప్పి - అక్కడ మిల్లెట్స్ సప్లయి చేయలేక, బియ్యము సప్లయి చేయలేక అక్కడి జనాన్ని నానా బాధలు పెడుతున్నారు. పర్మిట్ సరుకు వారానికి ఒకసారి ఇస్తామని అంటే, వారం పొడుగునా కావలసిన బియ్యానికి పెట్టుబడి పెట్టుకోలేక మార్కెట్‌కు వెళ్లి కొనుక్కొనే పరిస్థితి లేదు. రోజువారీ ఇవ్వమంటే- రోజూ ఎవరు వీరికి కనిపెట్టుకొని కొలుస్తారు అని అంటారు. మా ఊళ్లో 10 మంది హోల్‌సేలర్స్ ఉన్నారు. ఈ 10 మంది హోల్‌సేలర్స్‌ను చేతపట్టుకొని యీ పది కొట్లలోనే అమ్మాలని పట్టుదల. కాని అక్కడ ఉన్నటువంటి రిటైలర్స్ లైసెన్సుకు ప్రభుత్వం కట్టమన్న 400, 500 రు. కట్టలేక, లైసెన్సులు తీసుకోలేదు. వారు అమ్మటానికి వీలులేదు. ఈ హోల్‌సేలర్స్ 10 కొట్లవారిని కనిపెట్టుకొని ఉంటే—వారు కొట్లు ఉదయం 9 గం. లకు తెరుస్తారు. 11 గంటలదాకా అమ్ముతారు. ఇవాళ కోటా అయిపోయింది పొమ్మంటారు. నిరుడు అంతా ఇబ్బంది

పడ్డాము. ఈ సంవత్సరంకూడ అదే ఇబ్బంది వస్తున్నది. గవర్నమెంట్ పర్మిట్స్ మీద వచ్చే బియ్యం అంతా మామూలు మనుష్యులు తినరు. కిలో బియ్యం తీసుకువెళ్లి దంచి చెరిగేటట్లయితే అందులో ఏడున్నర గిద్దలకు బదులు 5 గిద్దలు తేలుతుంది. 2 పర్సెంట్ టాలరబుల్ లిమిట్ అని మంత్రిగారు అంటారు. వారిమీద కేసులు పెట్టకూడదు అంటారు. 10 పర్సెంట్, 20 పర్సెంట్ అయితేమట్టుకు కేసులు పెట్టేవారు ఎవరు? నెలరోజులనాడు పంచదార దొంగతనంగా ఎగుమతి అవుతుంటే పట్టుకొన్నారు. ఏమయినది? ఎవరో టి.వి.ఎస్ ఆఫీసులో ఉన్న గుమాస్తా ఆ కేసులో ముద్దాయిగా పోయినాడు. అసలు సరుకుదారు ఎవరో వారు మాత్రం బయటకు రాలేదు. బ్లాక్‌మార్కెట్ చేసేవారు తప్పించుకొంటున్నారు. ఇందాక ఒకాయన కేరళ సంగతి మాట్లాడారు. మద్రాసు సంగతి మాట్లాడారు భారతదేశమంతా ఒకటేనని మాట్లాడారు. సెంట్రల్ గవర్నమెంట్ ఆంధ్రదేశాన్ని భారతదేశంలో భాగంగా గుర్తించటంలేదని, ఇన్నాళ్లు జరిగిన చర్చలుబట్టి, బ్రహ్మానందరెడ్డిగారు నిన్నమొన్న యీ ఇండస్ట్రీస్ గురించి ఇచ్చిన ఉపన్యాసాలనుబట్టి తెలుస్తున్నది. మాకు ఎరువులకోటా సరిపోయినంత ఇవ్వకపోతే, మేము బియ్యం ఎక్కడినుండి ఇవ్వగలమని సెంటర్‌ను గట్టిగా అడిగామని నిన్న బలరామిరెడ్డిగారు దబాయింపు మాటలు ఇన్ని చెప్పినప్పటికీ, ఆంధ్రదేశం ఆహారంలో సర్‌ప్లస్ అని, రోజురోజుకు పంట పెరుగుతున్నదని ఎన్ని లెక్కలు ఇచ్చినప్పటికీ, ఇక్కడ తిండిలేక చచ్చిపోయే పరిస్థితులు ఎప్పడితే - పొరపాటు డిస్ట్రిబ్యూషన్ అని గవర్నమెంటునుండి కొంతమంది అంగీకరిస్తే, కొంతమంది కాదని అంటున్నారు. సరుకు అయితే ఉంది. డిస్ట్రిబ్యూషన్ లోపమని బ్రహ్మానందరెడ్డిగారుకూడ చెప్పారు. డిస్ట్రిబ్యూషన్ లోపమేకాదు, ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించిన లోపంకూడ ఉంది. మీరు ప్రొక్యూర్‌మెంట్ చేసేటప్పుడు మీరు మొనాపలీ ప్రొక్యూరింగ్ ఏజంట్‌గా ఉండవలసిన అవసరంఉంది. ఆ బాధ్యత ప్రభుత్వం పుచ్చుకోవటం లేదు. అందుకు ఫుడ్‌కార్పొరేషన్ ఉన్నదన్నారు. కాని ఆ ఫుడ్ కార్పొరేషన్ మిల్లర్స్ దగ్గరనుండి తప్ప, డైరెక్టుగా రైతునుండి కొనరు. మీరు నేరుగా ప్రొక్యూర్‌మెంట్ బాధ్యత పుచ్చుకొంటే-నాకు ఇంకో భయం ఉంది. ఎకరా, రెండు ఎకరాలు ఉన్నవారినికూడ-అందరిని కలిపి ప్రొక్యూర్‌మెంట్‌కు రమ్మని, ఎకరానికి బస్తా, రెండు బస్తాలు ఇమ్మనమని మీద వారిని పీడించుకుతింటారని, పెద్దపెద్ద భూస్వాములను, 50, 100, 500 ఎకరాలు ఉన్న అసామీలను వదలిపెడతారని, రెండు వేలు 10 వేల బస్తాలు నిల్వ చేసేటటువంటి అసామీలను వదలిపెడతారన్న భయం నాకు లేకపోలేదు. మీరు ఇదివరకు అటువంటివి చేశారు. ఇకముందు మీరు మొనాపలి ప్రొక్యూర్‌మెంట్ పుచ్చుకొన్నప్పటికీ అది చేయబోతారనే భయంనాకు ఉంది. ఏమైనప్పటికి అది చేసినపుడు. దానిసంగతి చూడవచ్చును. బస్తీ హోర్డర్ పల్లెటూరి హోర్డర్ చేతిలో వాడి కుటుంబానికి సరిపోయినది తప్ప మిగిలిన ధాన్యమంతా వారి దగ్గర ఉంచకుండా టోటల్‌గా ప్రొక్యూర్‌మెంట్‌చేసి గవర్నమెంట్ స్వాధీనం చేసుకొంటేతప్ప, డిస్ట్రిబ్యూషన్ సక్రమంగా చేయాలన్నప్పటికీ సాధ్యపడే విషయంకాదు. ఐదు ఎకరాలవాడివరకో, పది ఎకరాలవాడివరకో—ఆ లిమిట్ వరకు వదలిపెట్టి, మిగిలిన వారందరిదగ్గర నుండి ఈక్విటబుల్ బేసిస్‌మీద సర్‌ప్లస్ మొత్తాన్ని ప్రొక్యూర్‌చేసే పద్ధతిలో, ఈక్విటబుల్ ప్రొక్యూర్‌మెంట్, ఈక్విటబుల్ డిస్ట్రిబ్యూషన్ బాధ్యత ప్రభుత్వము తీసుకోవాలి. మన డెఫిసిట్ ఏరియా ఎంత ఉన్నది, మనకు ఎంతకావాలి అన్నది

మనం చూసుకోవాలి, టోటల్‌గా ప్రొక్యూర్ చేసి, మన డెఫిషిట్ ఏరియాకు ఎంత కావాలో చేసిన నిర్ణయం ప్రకారంగా ముందు అందుకు డిస్ట్రిబ్యూట్‌చేసి తర్వాతనే మిగిలిన వారికి పంపించండి. ధాన్యం, బియ్యంయొక్క ప్యూరిటీ విషయంలో గవర్నమెంట్ కంట్రోలులేదు. బియ్యం ధరలు మీరు కంట్రోలు చేయలేరు. మీకు వెనుకఉన్నటువంటి వెస్టెడ్ ఇంటరెస్ట్సు అటువంటివి. మీ మినిస్ట్రీలో సగ భాగం అంతా లాండ్ లార్డ్సుమతా. అందులో ఏమీ సందేహంలేదు. "మమ్మలను పర్సనల్‌గా అంటున్నారని" మీరు అంటారేమో. మీకు పర్సనల్‌గా ఉన్నటువంటి ఇంటరెస్ట్ మినిస్ట్రీలో రిప్రజెంట్ చేయకపోదు; రిఫ్లెక్ట్ కాకపోదు. హోర్డర్సుమీదకు, లాండ్ లార్డ్సుమీదకు మీరు పోరు. లార్జ్ స్కేలులో బ్రయిబరీ సాగించేటటువంటి ఉద్యోగస్థులను ఏమీ అనలేరు. ఆ లూప్‌హోల్స్ అన్నీ మీదగ్గరే ఉన్నవి. అందుకనే మీరు ఏమీ అనలేరు. మీరు, హోర్డర్, బ్లాకుమార్కెటీర్ ఈ ముగ్గురు కలిసి ఏజన్సీగా ఏర్పడి, యీ ఫుడ్ పొజిషన్ అంతను మడిల్‌చేస్తున్నారు తప్ప మరొకటి లేదు. లక్ష్మణదాసుగారు మాట్లాడుతూ చైనావారు వచ్చినపుడు వారు ఏదోచేస్తే, మీరు ఇంత డిమాన్‌స్ట్రేషన్స్ చేశారా, అప్పుడు యీ తీర్మానాలు పెట్టారా అని అడిగారు. వారు రష్యాగురించికూడ చెప్పారు. రష్యా తనకు కావలసినంతవరకు- మాన్‌సూన్ చెడిపోయినా పండించుకొంటున్నది. అయితే సోషలిస్ట్ కుటుంబంలో మిగిలిన దేశాలన్నింటికి ఇచ్చినటువంటి కమిట్‌మెంట్స్‌కు సరిపడినంత అక్కడ పండలేదు, సీజన్ చెడిపోయినందువల్ల. అందువల్ల అమెరికావద్ద, ఇంకా ఆహారం ఉన్నటువంటి చోట కొనుక్కోటానికి పోవలసివచ్చినది. వారు ప్రజలకు తిండిలేక మాడ్చిన పరిస్థితి రష్యాలోరాలేదు. ఎవరో ఏదో ఫిఫ్త్ కాలంచేసినట్టు చెందినట్లుఅన్నారు. ఫిఫ్త్‌కాలం ఎవరు? చైనా మంచిపనిచేసిందిఅనో, లేకపోతే మనతప్పుకూడ పాకిస్తాన్ విషయంలో ఉన్నదనో అనేవాడు ఫిఫ్త్‌కాలమిష్టా? లేకపోతే సరప్టిషన్‌గా దేశంలోచేరి, గవర్నమెంట్ యొక్క పాలసీలన్నింటిని ఫెయిల్‌చేస్తూ వాటిని నిష్ప్రయోజనముచేస్తూ, ప్రజలకు తిండి లేకుండాచేసి ప్రజలను గవర్నమెంట్ మీద (చెప్పకుండానే) రెచ్చగొట్టి గవర్నమెంట్ మీద అసంతృప్తిని క్రియేట్ చేసేవాడా ఫిఫ్త్‌కాలం అని అడుగుతున్నాను. నేను typical reactioa ఒకటి చెప్పుతున్నాను. మావైపున పెద్దగా political consciousness ఉండి Communism అంటె ఏమిటి Congress అంటెఏమిటి, అవన్నీ తెలిసినటువంటి వాళ్లుకాదు, ఎవరు ఏమిచెప్పినా వినేటటువంటి వాళ్ళే. ఆలాంటి చోట్ల typical reaction కన్పడుతుంది. ఏదో ప్రొద్దునమేత కొట్టుకొనేవాడు, సాయంత్రం దాక పనిచేస్తే ఆరు అణాలు, పండ్రెండు అణాలుదాక సంపాదించుకొనేటటువంటి వాడు, పెద్ద గంపెడు సంసారం, మీరందరు Congress తరపునో లేకపోతే గవర్నమెంటు తరపునో చైనాకు అక్కడికి పోయి ఆ పూర్వపు రోజుల్లో ఏదో బ్రహ్మాండంగా ఎకరానికి వంద బస్తాలు, 2 వందల బస్తాలు పండిస్తున్నారని మాకంటె ఎక్కువగా advertise చేశారు, మీవైపు, గవర్నమెంటు వైపునుంచి వెళ్ళినటువంటి వారు, అట్లాంటి వాడుకూడా ఒక వినికిడివల్ల అతని reaction ఏమిటో తెలుసునా? ఏమిటా చైనావచ్చి దేశంమీద పడింది, defend చేసుకోవాలి, చైనాచేసింది తప్పు అని మాటోటివాళ్లు అంటె దానికి వాడు అంటాడు "ఏమోలేండి కూడు అయినా పెడతారు" అని, ఆవిధంగా ఒక reaction, చాలా reflex (అప్రయత్నంగా వచ్చినటువంటి)

reaction వచ్చిందన్న మాట. ఎందుకు? కూడు పెట్టడానికి మీరు fail అయినారు. Socialist దేశాలలో ప్రజలకు కూడు పెట్టేటటువంటి ప్రయత్నాలు నిష్కల్మషంగా సాగుతున్నాయి. ఆచరణలో పెడుతున్నారు. ప్రతివాళ్లకు తిండి పెడుతున్నారు అనేటటువంటి విషయం మానోటా, మీనోటా, అందరినోటా వింటున్నారు. ఏమో అట్లాంటి గవర్నమెంటు వస్తే తిండి దొరుకుతుందనేటటువంటి ఒక అప్రయత్నమైనటువంటి reaction ఆలోచనా పూర్వకము కానటువంటి reaction వచ్చింది. అందువల్ల ఏమిటి దీని అర్థం, చైనా దండయాత్ర చేసిందని చెప్పినప్పుడు, పరాయి దేశం ఏదో మనపైన దండయాత్ర చేసిందిరా అనే general nationalist sentiment అడ్డం వచ్చి నిజమా అని ఎదురుతిరగవలసినటువంటి మనిషిపోయి ఏమోలెండి తిండి దొరుకుతుంది అంటాడు. కాబట్టి ఈ sentiment ఉన్నదే ఇది గవర్నమెంటుకు వ్యతిరేకమైన sentiment, దేశానికి వ్యతిరేకమైనటువంటి, ఈ sentiment ను breed చేసింది ఎవరు? మీలో ఉండేటటువంటి మీలో reactionery గా ఆలోచించేటటువంటి ప్రభుత్వ machineryమీ ఉద్యోగస్థులు, ఈ hoarders, ఈ black marketeersవీళ్లు ముగ్గురు కలిసి తయారుచేసినటువంటి అసంతృప్తి ఇది. నిన్న ఏమోఅంటూ దానికి దీనికి ఎక్కడయ్యా. Markist Communist party వారు అటు, వాళ్లను ఏదో Defence of India Rules క్రింద detain చేస్తే వాళ్లకు ఏదో చేయలేదు అంటారు, వాళ్లకు వీళ్లకు సంబంధం ఏమిటి అని అన్నారు. వీళ్లు నిజంగాచేశారో చేయలేదోగాని, వాళ్లు చేశారని ఇక్కడనుంచి ఢిల్లీవరకు ఉండే గవర్నమెంటు ఇంతవరకు కూడా ప్రత్యక్షంగా రుజువు చేయలేకపోయింది. ఇది మాత్రం స్పష్టం. మీ Food Ministry మీ వెనకల ఉంటె, మీరు ఆ నిజామాబాద్ Syndicate మీద, దేనిమీదనో action ఎందుకు తీసుకోలేదు. హైదరాబాదులో ఉండేటటువంటి Wholesalers Association మీద action ఎందుకు తీసుకోలేదు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, వారు మాట్లాడుతూ 'మీరు, మీరు' అని స్పీకరుగారిని అడ్రెస్ చేస్తున్నారు.

Sri P. V. Sivayya :— I am sorry, Sir. అందువల్ల ఈ Government, Food Ministry వీళ్ల వెనకాలఉండేటటువంటి లంచగొండితనం ఉద్యోగస్థులు, వీళ్ల వెనకాల ఉండేటటువంటి hoarders, black-marketeers, వీళ్లంతా కూడా ప్రజలకు ఈ రోజున మాడుస్తున్నారు. ఇది గవర్నమెంటు మీద అసంతృప్తి ఏర్పడడానికి కారణంగా ఉంటున్నది. గవర్నమెంటు దేశం పేరు పెట్టి defence అని దేశభక్తి appeal చేసింది. ఏమి చేసినప్పటికినీ, వాటిలో బూటకం చాలా ఉన్నది అనే పద్ధతిలో ప్రజలు react అవుతూ ఉంటే, వాళ్లు ఎట్లాగన్నా పోనీయండిరా మన దేశాన్ని. మనదేశ ప్రజలను మనకు defence చేసుకోవాలి అని వాళ్లకు నచ్చచెప్పి ఒప్పించేదానికి సతమతం కావలసి వస్తుంది. కాబట్టి ఇది అసలు విషయం. అందువల్ల indirect గానే charge చేస్తున్నారు. వీళ్లకు కేసులు పెట్టి, విచారించి రుజువు చేసి శిక్షలు వేస్తే బాగుంటుంది. వీళ్లను విచారించరట, శిక్షలు వేయరట. వీళ్లమీద ఏ Defence of India charges ఏమీ లేవు. ఉన్నవని చెప్పి prove చేసుకోలేక పోయినారు. కాని వాళ్లమీద Defence of India Rules క్రింద charges ఉన్నాయి. వాళ్లమీద ప్రజలు action తీసుకోడానికి సిద్ధంగా ఉన్నారు. కాని వాళ్లమీద

మీరు action తీసుకోరు. వాళ్లమీద action ప్రజలు తీసుకోడానికి గనుక బజార్లలో వచ్చేటట్లయితే, ప్రజలమీద action తీసుకొంటారు. Defence of India Rules వాళ్లకు వర్తింపజేస్తారు. వాళ్లందరిని కొడతారు, కాలుస్తారు, జైలులో పెడతారు. ఏమో black marketeers మీద 1800 కేసులు పెట్టామని చెప్పారు. అందులో రుజువైన కేసులు కొన్ని ఉన్నాయి. శిక్షలు వేశాము, జరిమానాలు వేశాము అని అన్నారు. కాని వాళ్లందరినికూడా Defence of India Rulesక్రింద ఎందుకు detain చేయలేదు ? నలుగురు black marketeers ను అలా detain చేయండి. ఒక పది మందిని ఆ రకంగా విచారణ లేకుండా detain చేయండి. మామూలుగా తిండి కావాలని బజార్లలో వచ్చేటటువంటి ప్రజలను కాల్చినట్లు ఒక black marketeer ను కాల్చివేయండి. నిజంగా ఈ black market ఉంటుందో ఉండదో అప్పుడు తెలుస్తుంది. ఈ prices control అవుతాయో లేదో అప్పుడు తెలుస్తుంది. మీరు అది చేయరు. Prices control కావాలని అన్నవాళ్లను, ప్రజలకు తిండి regular గా పంపకం కావాలని అన్నవాళ్లను, లంచగొండితనం పోవాలన్న వాళ్లను, Food Department ఇతర Departments లో ఉండే లంచగొండులనందరిని శిక్షించాలనే వాళ్లను, ఏవేవో మంతనాలు అడి వాళ్లు బయటికి వెళ్లిపోగానే ఇంకొక 5 పైసలు, 10 పైసలు పెంచుతూ ఉంటే, ఆ మంత్రిగారికి food hoarders కు సంబంధం ఏమిటి అని అడిగేటటువంటి వాళ్లను, అందరినిమాత్రం హోం Defence of India Rules క్రింద పెడతారు. కాని ఆ మంత్రిత్వశాఖ, అలాగే వాళ్ల వెనకాల ఉండేటటువంటి సిబ్బంది అంతా ఉన్నదే, లంచగొండి సిబ్బంది, hoarders సిబ్బంది black marketeers సిబ్బంది, వీళ్లందరిని Defence of India Rulesక్రింద చేయండి. మీరు అది ఎప్పుడూ చేయరు. వీళ్లను ఎవరినో, political parties మీకు గిట్టనటువంటి వాళ్లమీద Defence of India Rules పెడతారు. వీళ్లకు పెట్టడం ఏమిటి ! ప్రజలలో మీరు పని చేయవద్దు, ప్రజలలో మీరు చైతన్యం కలుగజేయవద్దు, political parties మేము ఇక్కడ ఉన్నాము అంటే, ప్రజలలో dis-affection create చేయడానికి మాత్రం మేము ఇక్కడ లేము. మీరు అందరికి తిండి పెట్టి సుఖపెడుతూ ఉండేటట్లయితే ఈ గవర్నమెంటు వట్టి దద్దమ్మ, దానిమీద తిరుగుబాటు చేయండని చెప్పే తెలివి తక్కువవాడు లేడు. అలాగు చెప్పితే విని గవర్నమెంటు మీద తిరుగుబాటు చేసేటటువంటివాడు లేడు. ఏమైనాసరే, అసంతృప్తి create అయితే, అది గవర్నమెంటు మూలంగానే, గవర్నమెంటును support చేసేటటువంటి vested intersts మూలంగానే, ప్రజలలో అసంతృప్తి ఏర్పడుతుంది. Political parties ఏవైనా ఉంటే, మేము తప్పనిసరిగా, ప్రజలలో ఉండేటటువంటి అసంతృప్తిని canalise చేసి దానిని political consciousness గా మార్చి, దానికి organisational రూపము ఇచ్చి తప్పనిసరిగా మీ మీద fight కు జనాన్ని తయారుచేయడానికి లేకపోతే political party అనేది నిష్ప్రయోజనము. Congress ఒక political partyగా ఉన్న రోజులలో ఆ పని చేసింది. Congress party అధికారంలోకి వచ్చింది. ఏయే వాగ్దానాలైతే ఇచ్చిందో ఆ వాగ్దానాలన్నిటిని అమలు పెట్టకుండా భంగము చేస్తున్నది. Basic need, తిండి పెట్టడం మానివేసింది. అలాంటి గవర్నమెంటు మీద ఉండేటటువంటి అసంతృప్తిని canalise చేయడానికి, దానిని organise చేయడానికి గవర్నమెంటు మీద పోరాడించడానికి political party గా మేము గనుక

ఉండకపోతే, మీది political party అని అనిపించుకోవలసిన అవసరం లేదు. కాబట్టి, వారుమమ్ములను కొత్తగా ఎక్యూజ్ చేయవలసిన అవసరంలేదు. పొలిటికల్ పార్టీ అనేది వర్క్ ఇన్ ది నేమ్- ఏ పొలిటికల్‌పార్టీ అయినప్పటికి, అది ప్రజల తరపున పనిచేసే పొలిటికల్ పార్టీ ఐనట్లయితే, తప్పనిసరిగా అది ప్రజలలోవుండే జెన్యుయిన్ అసంతృప్తిని కాన్‌వాస్‌చేసి, ఆర్గనైజ్‌గా గవర్నమెంటుపై పోట్లాడుతుంది. అయితే, వారికి ఆర్గనైజ్‌గా వారిపై జనం వచ్చి పోట్లాడకూడదు. అన్ ఆర్గనైజ్‌గా వారు బజార్లోకిరావాలి. అప్పుడు వారిని అరాచంలేపారు అంటారు. వారిని కాల్చి చంపుతారు. జైళ్ళలోపెడతారు. అందువలన, పొలిటికల్ పార్టీస్‌నన్నింటిని ప్రిమెచ్యూర్‌గా జైళ్ళలోపెట్టడం యిదేమీ కొత్తవిషయంకాదు. నేను కాంగ్రెసులో వుండేరోజుల్లో- అటువైపు ఎవరైనా పాతకాంగ్రెసువారువుంటే వారికితెలుస్తుంది, జ్ఞాపకంచేస్తున్నాను. పాతకాంగ్రెసువాళ్లం మేము బ్రిటిష్‌గవర్నమెంటుపై యివే ఉపన్యాసాలుచేశాము. అదేపని ఈరోజునకూడా చేస్తున్నాం. కారణమేమిటి? బ్రిటిష్ గవర్నమెంటుకు, మనగవర్నమెంటుకు తేడావుండాలి. కాని, బ్రిటిష్ గవర్నమెంటు వున్నరోజుల్లో ఏపద్ధతిలోనడిచిందో, యీనాడుకూడా అదేపద్ధతిలో అధికారంలోకి వచ్చిన యీప్రభుత్వంకూడా చేస్తుంటే వారిపైపోట్లాడితే తప్పేమివచ్చింది అని అడుగుతున్నాము. అందుచేత ఆపద్ధతులను మానుకోండని మీద్వారా వారికిచెబుతున్నాము. ఎవరికైతే వెస్టెడ్ యింటరెస్ట్సు వున్నాయో, ఎవరైతే లంచగొండులో వారితో లాలూచీపడకండి. వారిదగ్గర మీకాళ్ళు వణకవలసిన అవసరంలేదు. వారందరిపై చర్యలుతీసుకోండి. మిమ్ములను బలపరుస్తాం. టోటల్ ప్రొక్యూర్‌మెంటు చేయడానికి మీరు పూనుకుంటే మేమందరం మీవెనకాల వుంటాము. ఈ హోర్డర్సుకు బ్యాంకుల నుండి యిన్వెస్టిమెంట్సు యిప్పించడం మానివేయండి, అందుకు మేమందరం మీవెనకాలవున్నాం. బ్లాక్‌మార్కెటీర్స్‌ను పట్టుకుని శిక్షించండి, మేమందరం మీవెనకాలవున్నాం. మేముపట్టియిచ్చిన బ్లాక్‌మార్కెటీర్‌పై కేసుపెడతామని, తప్పకుండా చర్యతీసుకుంటామంటే, గ్యారంటీయిస్తే తప్పకుండా మేము పట్టియిస్తాం. వారిని పట్టుకొనడానికి మేమువెళ్ళినప్పుడు, మార్కాపూర్‌లోలాగానో, మరొకచోటలాగానో చేయకుండావుంటే బ్లాక్‌మార్కెటీర్స్‌ను అయిదునిమిషాలలో పట్టిస్తాం, మాఊళ్లోవున్న బ్లాక్‌మార్కెటీర్స్‌ను అయిదునిమిషాలలో పట్టిస్తాను ప్రభుత్వంగనుక ఆగ్యారంటీయిస్తే.

శ్రీ రామచంద్రరావు దేశపాండే:—అధ్యక్షా, కోరంలేదు.

(The Bell was rung)

శ్రీ పి. వి. శివయ్య:—ఈపనులన్నీ గనుక గవర్నమెంటు చేసినట్లయితే, గవర్నమెంటువెనుక మేము ఎప్పుడూ వుంటాముఅని హామీయిస్తున్నాను. అలాగాక, మీరు వారందరినీ వెనకేసుకొచ్చినట్లయితే, వెస్టెడ్ యింటరెస్ట్ వున్నవారిని, బ్లాక్‌మార్కెటీర్స్‌ను వెనకేసుకొచ్చినట్లయితే డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సు వారికోశంకాదు, మీకోసంవుంది అని గనుకప్రవర్తిస్తే, తప్పనిసరిగా ప్రజలందరినీ మొబిలైజ్ చేయవలసిఉంటుంది. హోర్డర్స్‌పై, బ్లాక్‌మార్కెటీర్స్‌పై ఫైట్‌చేయవలసి ఉంటుంది. మీరుగనుక అడ్డువస్తే మీపైకూడా ఫైట్‌చేయవలసి వస్తుంది. అందులో సందేహమేమీలేదు. పూర్వం స్వాతంత్ర్యంకొరకు కాంగ్రెసు పోరాడేరోజుల్లో మీరు ఏమ్మాటలుచెప్పారో. స్వరాజ్యం వచ్చినతర్వాత ప్రజలకు మీరు ఏహామీలనైతే..

యిచ్చారో, ఆహామీలను నెరవేర్చడానికి సంపూర్ణమైన మనస్సుతో ప్రయత్నించండి; లేకపోతే, వాటికి మేము దూరంగా వెళ్లిపోతున్నామని ఒప్పుకోండి. మిమ్మల్ని అడిగి, అడిగి మాకువిసుగెత్తింది. మావారు మీరు 'అదిచేయాలి, యిదిచేయాలి' అని అడుగుతూ 'ఏమిటిరా, మావాళ్లు యిట్లా అడుగుతున్నారు, యింకాను' అనే నేను ఈ మూలకూర్చుని అనుకుంటూ వుంటాను. మేము చెప్పినప్పుడల్లా 'మేముచేస్తున్నాం' అని అంటున్నారేతప్ప ఏమీచేయడంలేదు. బ్లాక్‌మార్కెటీర్‌ను ఫ్రీగా దేశంపై వదిలిపెట్టి జనాన్ని దోచుకోమని చెబుతున్నారు. అందుకనే యిటువంటి కఠినమైన మాటలతో నేనీనాడు చెప్పవలసివస్తున్నది. ఎక్కడోలేదు ఫిఫ్తుకాలం, ఫిఫ్తుకాలం అనేవాడు గవర్నమెంటులో, గవర్నమెంటు వెనకాల, గవర్నమెంటు తరఫునవుంటూ దేశంయొక్క శ్రేయస్సుకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని, ముఖ్యంగా ఆహారసమస్య విషయంలో యీవిధంగా మీరుచేస్తున్నారని నేను మీపై డైరెక్టుగా చార్జిచేస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ జి. సి. కొండయ్య:—అధ్యక్షా, మిత్రులు శివయ్యగారి ఉపన్యాసం తరువాత నాకు ఏమి మాట్లాడాలో అర్థంకావడం లేదు. ఏమైనా ఆయన food నుండి politics కు పోయి, ఆయన అనుకునే పార్టీయొక్క నిజస్వరూపాన్ని చూపినందుకు చాలా సంతోషం. ఈ ఆహార సమస్యను వారు చివరికి ఏదశకు తీసుకువెళ్ళనున్నారో చాలా చక్కగా చెప్పారు. అందుకు వారిని congratulate చేస్తున్నాను. ఒక్క రాష్ట్రానికే సంబంధించినది గాక, దేశానికంతటికీ సంబంధించిన యీ ఆహార సమస్య విషయమై వారు కొన్ని సూచనలు చేశారు. మొదటిది nationalisation of food grains; stoppage of inter-state transactions in private sector; statutory rationing in major towns. Informal rationing in villages, total procurement గూర్చి చెప్పారు. వీటినిగూర్చి ఒక ప్రధానమైన policy గానే వారు చెప్పారు. దేశంలో యీనాడు ప్రజలు ఎదుర్కొంటున్న ఆహార సమస్యను పరిష్కరించడానికి వారు చెప్పినవే తోడ్పడేటట్లయితే వాటిని అమలు జరపడానికి ప్రభుత్వం ఎప్పుడూ వెనకాడదు. కాని, అవి ఎంతవరకు తోడ్పడతాయనేది మనం ఆవేశం లేకుండా, నిర్మొగమాటంగా ఆలోచించుకొనవలసి వుంటుంది. ఇది పార్టీల అభిప్రాయాలతో ముడిపెట్టి ఆలోచించవలసిన సమస్యకాదు. దేశంలో కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన తరువాత — 'బహుశా బెంగాల్ కరువు' యొక్క దారుణ పరిస్థితులను మనం యింకా మరచిపోలేదు. అంతకు ముందు మనకు తెలిసినంతవరకు, ఒక శతాబ్దంనుండి యీ దేశంలో ధాతకరువులని, యితర కరువులని యిటువంటి వాటిగూర్చి మనం వింటూ వొచ్చాము. ఈ దేశంలో భూవిస్తీర్ణం ఎంత వున్నది, పండిస్తున్న ధాన్యంకు, తింటున్న జనాభాకు మధ్య చాలా కాలంగా gap వున్న సంగతి మన అందరికీ తెలుసు, దానిని పరిష్కరించటానికే ప్రయత్నిస్తున్నాం. ఇందుకు యింకా 10, 15 ఏండ్లు పడుతుందని అనుకుంటున్నాం. దేశంలో 40 నుండి 60 లక్షల టన్నుల ధాన్యంకు లోటు వున్నదని opposition వారికి తెలుసు. ప్రభుత్వ పక్షానికి తెలుసు. ఈ లోటు వలన ప్రతి సంవత్సరం యితర దేశాలపై ఆధారపడవలసి వస్తున్నది. పోయిన సంవత్సరం, యీ సంవత్సరం, బహుశా వచ్చే సంవత్సరం కూడా యిటువంటి లోటును మనం ఎదుర్కొనవలసి వస్తుంది. ఇందుకు మనం ప్రయత్నిస్తున్నాం. ఈ సమయంలోనే ధరలు పెరుగుతూ వుంటాయి. ఈ విషయం

విస్మరించరాదు. ఈ ఆహార సమస్యను పరిష్కరించడం ఒక నెలలోనో, ఒక సంవత్సరంలోనో సాధ్యమయ్యే పనికాదు. కాని, అందులోని ప్రధానమైన విషయాలను మాత్రం ఎందుకు విస్మరించడం జరుగుతున్నదో మాత్రం అర్థం కావడంలేదు. బంజరు భూములలో పట్టాలుయిస్తే యీ సమస్య పరిష్కారం అవుతుందని కొందరన్నారు. నాకు అందులో నమ్మకం లేదు. ఎందుకంటే — పట్టాలు యిచ్చినా, యివ్వకపోయినా ఆ భూములన్నీ యిప్పుడు సాగులోనే వున్నాయి. ఆ భూముల తాహతునుబట్టి అక్కడ పంట పండించడం జరుగుతున్నది. అందువలన ప్రత్యేకంగా యిప్పుడు వాటిలో పట్టాలుయిస్తే యీ సమస్య పరిష్కారం అయిపోతుంది అనుకోవడం పొరబాటు. అలాగే, లాండ్ రిఫార్మ్సు డిఫెక్టివ్‌గా వుండడంవలన యీ సమస్య ఉత్పన్నమయింది అని ఒక మిత్రుడు వాదించాడు. నేను అట్లాగకూడా అనుకోను. లాండ్ డిస్ట్రి-బ్యూషన్ సరిగా వున్నంత మాత్రాన ఎకరానికి పదిపుట్లు పండుతుందని నేనుఅనుకోను. ఇప్పుడు సమస్య అదికాదు. పండే ధాన్యం ఎలాగూ పండుతున్నది; ఎవరి చేతిలో, ఎంత వున్నప్పటికీ, ఆహార సమస్య పరిష్కారానికి సక్రమంగా లాండ్ డిస్ట్రిబ్యూషన్ జరిగితే లాంగ్‌రన్‌లో అది ఉపయోగపడుతుందని ఒప్పుకుంటాను. డిస్ట్రిబ్యూషన్ జరిగితే వెంటనే యీ సమస్య పరిష్కారం అయిపోతుందని, పూర్తిగా యీ సమస్యా పరిష్కారమంతా దానిపైనే ఆధారపడి వుందంటేమాత్రం నేను ఒప్పుకోను. ఇప్పుడు ఎకరానికి ఎంత తాహతు వుందో అంత పంట పండించడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఆ విధంగా పండుతున్నది. అందువలన కేవలం యిదంతా లాండ్ డిస్ట్రిబ్యూషన్ పైననే ఆధారపడి వున్నదనుకోవడం సరియైన అభిప్రాయం కాదు. ఇందులో ముఖ్య మయినది, యీ నాడు దేశంలో వున్న లోటు. అందుకు వివిధ సూచనలు ఉన్నవి. పోయిన సంవత్సరం కొంత లోటు వుంది. ఈ సంవత్సరం వుంది. వచ్చే సంవ త్సరం యీ లోటు యింకా ఎక్కువగా వుంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను. ఈ సంవత్సరం లేట్ రెయిన్స్‌మూలంగాను, అట్లాగే ఫ్లడ్స్ మూలంగాను, డెఫనెట్‌గా కొంత పంట పడిపోతుందని నేను అనుకుంటున్నాను.

అందువల్ల వచ్చే సంవత్సరం యీ ఫుడ్ యిస్యూ యింకా సీరియస్‌గా వుంటుం దని మనం ఊహించవచ్చు. ఈ లోటు ఎక్కడవుంది? సైంటిఫిక్‌గా, వాస్తవంగా ప్రభుత్వం అంచనావేసి సరైన ట్రాన్స్‌పోర్టు, నిలవచేసి — స్టోరేజి ఫెసిలిటీస్ కలుగ జేసి, డిస్ట్రిబ్యూటింగ్ పాయింట్స్‌పెట్టి — ఇవన్నీ కో ఆర్డినేట్ చేసి ప్రభుత్వం నిర్వ హించుకోలేని లోపమా? ముందు యీ ఆహార సమస్య పరిష్కారం చేసుకోలేక స్టాట్యూటరీ రేషనింగు, టోటల్ ప్రొక్యూర్‌మెంటు అనే పద్ధతులవల్ల యీ సమస్య పరిష్కారం అవుతుందా అనేది చూడవలసి వుంటుంది. దేశంలో వ్యవసాయం మీద పని చేసేవారు — పల్లెటూళ్ళలో నూటికి 70 మంది వున్నారు. వారు పండించే పంట కేవలం వారి కన్సంప్షనుకు ఎంత అవుతోంది, వ్యవసాయంమీద లేకుండా పట్టణాల లోను, ఇతర పరిశ్రమలలోను, ప్రభుత్వ శాఖలలోను పని చేస్తున్న జనాభా ఎంతవుంది అనేది లెక్క వేసినప్పుడు 30 పర్సెంటు వున్నారని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. జనాభాలో 70 పర్సెంటు ఉత్పత్తి చేస్తున్న ఆహార పదార్థాలను — అందులో ¾ వంతు వారే కన్స్యూమ్ చేస్తున్నారు. ¼ వంతు మాత్రమే పట్టణాలకు, ఇండస్ట్రియల్ ఏరియాలకు వెడుతోంది, అది 25 శాతం పాప్యులేషనుకు మాత్రమే సరిపోతోంది.

అంటే దేశంలో 5 శాతం జనాభాకు మన దేశంలో ప్రొడక్షను లేదు. దానినే 40-60 లక్షల టన్నుల డిఫిసిట్ అని లెక్క వేశారు. మనం ఆ లోటును ఫేస్ చేయవలసి వుంటుంది. పట్టణాలలోగాని, ఇండస్ట్రియల్ ఏరియాలలోగాని, లోటు ప్రాంతాలలోగాని మనం ఫీలయ్యే డిఫిసిట్ అంతా 5 పర్సంటు జనాభాకు పండించలేక పోయిన లోటే. ఇదీ మన ముందున్న సమస్య. దీనిని పరిష్కారం చేసుకోవాలి. టోటల్ ప్రొక్యూర్‌మెంటు, టోటల్ నేషనలైజేషన్ ఆఫ్ ఫుడ్ డిస్ట్రిబ్యూషనుఅని — ఇదంతా స్వాధీనం చేసుకుంటే చేసుకోవచ్చు గాని అట్లా స్వాధీనం చేసుకున్నంత మాత్రాన మనకు కావలసిన 60 లక్షల టన్నుల లోటు తీరుతుందా? లేకపోతే, మనకు కావలసిన 5 శాతం జనాభాకు ఆహార పదార్థాలు యీ నేషనలైజేషనువల్ల పండించ గలుగుతామా? 5 శాతం జనాభాకు పండించుకోలేని మనం—60 లక్షల టన్నుల ధాన్యాన్ని అమెరికానుంచో, ఇంకొక దేశంనుంచో ప్రతి సంవత్సరం ప్రభుత్వం తెప్పించుకుంటోంది. షిప్పింగు ఆలస్యమయిగాని, వచ్చిన దానిని స్టోర్ చేసుకో లేకపోవడం వల్లగాని, స్టోర్ చేసుకున్న దానిని స్కేర్‌సిటీ ఏరియాలకు డిస్ట్రిబ్యూట్ చేసుకోలేక పోవడం—యీ మాత్రం డెఫిసిట్ ఫేస్ చేయలేని ప్రభుత్వం మొత్తం అంతా నేషనలైజ్ చేసినంత మాత్రాన, మొత్తమంతా ప్రొక్యూర్ చేసినంతమాత్రాన డిస్ట్రిబ్యూట్ చేయగలుగుతారని నమ్ముతున్నారా? మిత్రులు చెప్పినట్లు పర్మిట్స్ యిస్తారు. ధరలు నిర్ణయించరు, నిర్ణయించమని అడిగితే లంచం కావాలంటారు, ఇవ్వకపోతే నిర్ణయించరు, నిర్ణయించినా తగిన స్టాక్ యివ్వరు, మరలా లంచం యివ్వవలసివుంటుంది. చెక్ పోస్టులు పెట్టారు, లంచం యిస్తే పోనిస్తున్నారు, లేనివారిని ఆపేస్తున్నారు—ఇవన్నీ వింటున్నాము. ¼ వంతు డిఫిసిట్ ఫేస్ చేయలేని మన ప్రభుత్వం నిర్వహణ—టోటల్ నేషనలైజేషను చేసి అన్ని ప్రాంతాలకు కూడ స్టాట్యుటరీ రేషనింగు—50 వేలు అంతకుపైగా జనాభా వున్న చోట్ల స్టాట్యూటరీ రేషనింగు, 500 కు పైన వున్నచోట్ల ఇన్‌ఫార్మల్ రేషనింగు అన్నారు. ఈ రిజల్యూషను ప్రకారం 99 పర్సంట్ ఆఫ్ ది పాపులేషను యీ రేషనింగు క్రింద కవర్ అవుతుంది. టోటల్‌గా ప్రభుత్వం దేశంలోని ఫుడ్ ట్రేడ్ స్వాధీనం చేసుకోవలసి వుంటుంది. ఇప్పుడు 10 లక్షల మంది హోల్ సేల్‌లోగాని, రిటెయిల్‌లోగాని—డీలర్సు—ఆహారధాన్యాల వ్యాపారంలో వుంటున్నారు. వారంతా సరిగా ప్రభుత్వం ఫిక్స్‌చేసిన రేటుకు యిస్తున్నారని నేను అనను. బ్లాక్ మార్కెట్ చేయడంలేదని నేను అనను. కాని, పది లక్షల మంది చేస్తున్న ట్రేడ్ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడుపవలసివుంటుంది. ప్రయివేటు రంగంలో పది లక్షలమంది అంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నప్పుడు పది లక్షలమందే చేస్తారని నేను అనుకోను. ఇంకా ఎక్కువ నంబరు కావలసివుంటుంది. ఆహార సమస్యమీద ముఖ్యమంత్రుల సమావేశంగాని, ఫుడ్ కార్పొరేషనుగాని వేసిన అంచనా ప్రకారం యీదేశంలో రేషనింగు అమలు చేయడానికి పర్ హెడ్ ఖర్చు 2.50 రు.లు అవుతుంది. ప్రభుత్వం అనుకున్న పద్ధతులలో రేషను సప్లయి చేయడానికి ఒక్క మనిషికి ప్రభుత్వం చేయవలసిన ఖర్చు యిది. ఇది ధరలు తగ్గించడం కోసం ప్రభుత్వం యిచ్చే సబ్సిడీ కాదు. రేషనింగ్ అమలు చేయడానికి అయ్యే ఖర్చు మాత్రమే పర్ హెడ్ 2.50 రు.లు అవుతుందన్నారు. ఈ రిజల్యూషను ప్రకారం 50 వేల జనాభా అంతకంటె ఎక్కువ గలిగిన ప్రాంతాలలో స్టాట్యూటరీ రేషనింగు,

500 పైన గల ప్రాంతాలలో ఇన్‌ఫార్మల్ రేషనింగు పెట్టి జరపాలంటే—నేను ఒక తాత్కాలిక లెక్క వేశాను—11 కోట్ల ప్రజలకు ఇది అనువర్తింప బడుతుంది. దీనినిబట్టి 30 కోట్ల రూపాయలు సంవత్సరానికి యీ రేషనింగు అమలు చేయడానికి మాత్రమే ఖర్చు అవుతుంది. 40 కోట్ల రూపాయలతో పది లక్షలమంది అడిషనల్ స్టాఫ్ వేసి ప్రభుత్వం యీ రేషనింగు అమలు చేయవలసి వుంటుందనేది మనం మరచిపోకూడదు. అంతమాత్రంచేతనే యీ సమస్య పరిష్కారం అవుతుందా అంటే కాదు. ఇండస్ట్రియల్ ఏరియాలలో, ప్రభుత్వ అండర్‌టేకింగ్స్‌లో ప్రభుత్వ ఆఫీసులలో పనిచేసే ప్రాంతాలలో ధరలు పెరిగిపోతున్నాయి. అదుపులో పెట్టలేక పోతున్నారు కాబట్టి సబ్సిడైజ్ రేట్సుకు యివ్వవలసివుంటుంది అంటున్నారు. ఎంత అవుతుందో ప్రభుత్వం అంచనా వేయవలసివుంటుంది. టోటల్ రేషనింగ్ అంటే అర్థం ఏమంటే—యీక్విటబుల్ ప్రొక్యూర్‌మెంట్ అన్నా, ఏమి అన్నా పల్లెలలో వున్న స్టాకు అంతా ప్రభుత్వం ప్రొక్యూర్ చేయవలసివుంటుంది. కొన్నికొన్ని పాయింట్స్‌లోవున్న డిఫిసిట్ మీట్ చేయడానికి దేశంలోని 80 శాతం భాగాన్ని డిఫిసిట్ చేసేస్తారు. కొద్ది ప్రాంతాలలోవున్న డిఫిసిట్‌ను మీట్ చేయలేని మనం 80 శాతం దేశాన్ని—ఇంబాలెన్స్‌చేసి లోటు ఎక్కడ వుందో ఎక్కడలేదో చూచి సర్దుబాటు చేసుకోలేక, డిస్ట్రిబ్యూషను సరిగా చేయలేక మొత్తం దేశాన్ని అధ్వాన్న పరిస్థితులలోకి తేవడం మాత్రమే. యీ టోటల్ రేషనింగు, నేషనలైజేషన్ ఆఫ్ ఫుడ్ ట్రేడ్ అనే నినాదాలు అందుకే దారితీస్తాయని నా అభిప్రాయం. రేషనింగ్ యీ దేశానికి కొత్తది కాదు. పూర్వం వార్ టైములో యీ రేషనింగు అనుభవించాము, బాధలు అనుభవించాము. యుద్ధకాలంలో రేషనింగు అమలు జరుగుతుంది కాని ఆర్డినరీ లైఫ్‌లో నేషనుయొక్క మామూలు ప్రోగ్రెస్‌లో వార్ ఎకానమీ పెట్టి నడిపించాలనడం—అనేక రకాలైన అవాంతరాలకు, దగాకు, లంచగొండితనాలకు, లేనిపోని అవస్థలకు దారితీస్తుందనేది స్పష్టం. వారు ప్రభుత్వాన్నే లంచగొండి ప్రభుత్వం అన్నారు. అలాంటి ప్రభుత్వాన్నే యీ రేషనింగు అమలు జరపమనడంలో అర్థం ఏమిటి? శివయ్యగారు దాని అర్థం చివరలో చెప్పారు, చాల సంతోషం. రాజకీయాలకు, ఆహారానికి సంబంధం లేదని నిన్న ఎవరో మాట్లాడారు. ఈవేళ ఆహారానికీ రాజకీయాలకు సంబంధం వుందని చెప్పారు. ఏమైనా వారు చెప్పేది పరిష్కారమార్గమైతే చేపట్టవచ్చు. కాని, దానివల్ల సమస్య పరిష్కారం అవుతుందని నేను అభిప్రాయ పడడంలేదు. దానికి ప్రత్యామ్నాయవాదం కూడ వుంది. స్వేచ్ఛ మార్కెటుకు వదిలితే సరిపోతుందనికూడ వుంది. మనకు స్వేచ్ఛా మార్కెటు అనేక సంవత్సరాలనుంచి వుంది. స్కేర్సిటీ రావడం, క్రైసిస్ రావడం చూస్తు న్నాము. అందుచేత, అదికూడ పరిష్కార మార్గమని నేను అనుకోను. పట్టణాల లోను, ఇండస్ట్రియల్ ఏరియాలలోను—ఒత్తిడి వచ్చే ప్రాంతాలలో ఎంత అవసరం వుంటుంది. ఎంత కొరతవుంది అనేది చూచి, సైంటిఫిక్‌గా డేటా తీసుకొని, ఏయే నెలలలో ధాన్యం కావలసి వుంటుందో చూచి, ప్రొక్యూర్ చేసిపెట్టి, ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు యిచ్చేటట్లు చేయడంమాత్రమే పరిష్కార మార్గం అవుతుంది. మిగతా ప్రాంతాలలో ప్రభుత్వం ఫిక్స్ చేసిన రేటుకు ఖచ్చితంగా అమ్మేటట్లు ఏర్పాటు చేసి, కఠినంగా డిపార్టుమెంటులు పనిచేసేటట్లు చేస్తే రేషనింగువల్ల వచ్చే దుష్ఫలితాలు

రేషనింగు లేకుండా ఫ్రి మార్కెటు వుంటే వచ్చే దుష్ఫలితాలుకూడ రాకుండా బాలన్స్ చేయడం ఒకటే మార్గమని నేను అభిప్రాయ పడుతున్నాను.

(Sri B. V. Siviah in the Chair)

దానిని పరిష్కారం చేయడానికి మన రాష్ట్రంలో కొన్ని పద్ధతులు అనుసరించారు. మా జిల్లాలో అనుభవం నేను చెబుతాను. కొన్ని కో-ఆపరేటివ్ సొసైటీలకు consumers సొసైటీలకు వాటిని ఇచ్చారు. నన్ను అడిగితే ఇవి ప్రయివేటు ట్రేడర్సు కంటె worse గా అయి కూర్చున్నాయి. ఒక కొట్టులో పది బస్తాలు అమ్మాలని ఇస్తారు అనుకోండి, ఆయన మూడు బస్తాలు అమ్ముతాడు. రేషనింగ్ అంటే అర్థం ఏమిటి—lengthening of queues. అది తప్పదు. కిరసనాయిలుకు రేషనింగ్ అంటే ఒక మైలు క్యూ. బియ్యం రేషనింగ్ అంటే రెండుమైళ్ళ క్యూ. గుడ్డరేషనింగ్ అంటే నాలుగు మైళ్ళు పొడుగు ఉంటుంది. ఇంత పొడుగైన క్యూలో నిలబడి, కాలం భ్రష్టు పట్టించుకుని, energy రోడ్లమీద ఖర్చుచేసుకుని సంపాదించేది—చివరకు అయిపోయింది అంటారు. మా town లో రేషనింగ్ పెట్టినపుడు జరిగిన ఫలితం ఇది. నాలుగు బస్తాలు అమ్మి మిగతావి లేవు అంటాడు. నాలుగు బస్తాలే అమ్మాడు, మిగతాది ఏమైనదనే అంచనా లేదు. ఎవరు distribute చేసారంటే కో-ఆపరేటివ్ సొసైటీలు, consumers సొసైటీలు అన్నారు. నెల్లూరు మార్కెటునుంచి తీసుకు పోయి మద్రాసులో అమ్ముతుంటారు. బోర్డరులో నాలుగు కోఆపరేటివు సొసైటీలు పెడతారు. కో-ఆపరేటివ్ లారీ అంటే ఎవ్వరూ ఈ లోకంలో ఎవ్వరూ పట్టుకోరు. మామూలు ట్రేడర్సునే check చేయలేకపోతున్నాము. చాలా ప్రాంతాలలో ఈ కో-ఆపరేటివ్ సొసైటీలనేవి political gambling dens గా తయారై కూర్చున్నాయి. అటువంటి వాటిని మనం ఇచ్చాము. ఎక్కడ ఉన్నా మనిషి అనేవాడు ఒక్కటేకదా! ప్రయివేటు రంగంలో profit కావాలనుకుంటాడు, ప్రభుత్వ రంగంలో లంచం రూపంలో ఉంటుంది, ఏదో రూపంలో పొందడానికి తాపత్రయ పడుతూనే ఉంటాడు. Entire atmosphere balance చేయడం ఎట్లాగు అని చూడకుండా ఒకదానిలోనుంచి మరొకదానిలోకి నెట్టినందువల్ల మరింత corrupt కావడానికి మాత్రమే పనికివస్తున్నది. కొన్ని ప్రాంతాలలో ధాన్యం వస్తుంది, రోజూరాదు. వారం రోజులు పడుతుంది. ఈ లోపల గందరగోళం అవుతుంది. విన్న ఒకాయన చెబుతూంటే విన్నాను—ఆంధ్ర రాష్ట్రంలో నూకలకుకూడా పర్మిటు కావాలి అన్నారు. తాడెపల్లిగూడెంలో నూకలకు సకాలంలో పర్మిట్లు ఇవ్వకపోవడంవల్ల కొన్ని టన్నుల నూకలు ఎందుకు పనికిరాకుండా పోయాయని పత్రికలలో చూచాము. స్వయంగా నాకు కొంతమంది చెప్పారు. నూకలు తినే ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. అక్కుళ్లు తినే ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. Millets తినే ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. ఏఏ ప్రాంతాలలో ఏమి తింటారు, ప్రజల అలవాట్లు ఏమిటి అనేది ఒక picture తీసుకోకుండా distribute చేయడంలో ఇబ్బందులు వస్తున్నాయి. Transport కు సంబంధించిన ఇబ్బందులు వస్తున్నాయి. Transport కు మనం రైల్వేల మీదనే ఆధారపడితే లాభంలేదు. నేను మిత్రులతో మాట్లాడుతూంటే విన్నాను. కిరసనాయిలు యిబ్బంది మద్రాసులో లేదు. కేంద్రీకరించి జనాభాఉన్న అక్కడ పరిష్కారమయినది. సికిందరాబాదు, హైదరాబాదులలో మాత్రం lengthening of queues కనబడుతోంది. రైల్వే వ్యాగన్లు

delay అవుతున్నాయి అంటున్నారు. లారీలమీద తీసుకువచ్చి సప్లయి చేయడానికి ప్రయత్నం చేయకూడదా? రైల్వే వాగెన్లకొరకే కనిపెట్టుకుని కూర్చుంటారు. ఎన్ని వాగెన్లు కావాలనేది నిర్ణయించేది మనంకాదు. ఎవరో నిర్ణయిస్తారు. తగిన facilities లేకపోవచ్చును. దానివల్ల పదిరోజులు అంతా suffer కావలసిందేనా? ప్రథమంగా stock; తరువాత transport. రెండింటికి అవినాభావ సంబంధం తీసుకుని ఏ రకమయిన ధాన్యం కావాలో సప్లయి చేయవలసి ఉంటుంది. ఎవరో మాట్లాడుతూ చెప్పారు — కొద్దిమంది హోల్‌సేలర్లు, రిటేలర్లు పెట్టడంవల్ల ఎంతో time అనవసరంగా క్యూలలో దండగ అయిపోతున్నది అని. రేషనింగ్ అంటేనే అది. లేకపోతే ఇంటింటికి ఒక షాపు పెడతామా? నూరు ఇండ్లకు ఒక షాపు పెడతామా? అట్లా అయితే entire government machinery రేషనింగ్ అమలు చేయడానికి చాలదని దృష్టిలో పెట్టుకోండి. ఇంతా చేసిన తరువాత ధర ఏమయినా తగ్గుతుందా? Scarcity కి ధరకు ఏమీ సంబంధం లేదు. మన దేశంలో ధరలు పెరగడానికి వేరే కారణాలున్నాయి. Money supply కి national production కు ఉండే gap ఈ ధరల పెరుగుదల క్రింద వస్తోంది. అందుచేత నిర్ణయించిన ధరలు కంట్రోలు చేయడం ఎట్లా అనేది చూడాలి. Statutory rationing తెచ్చినంత మాత్రంచేత ధరలు కంట్రోలు చేయగలరా? ఇంతకుముందే చెప్పాను — రేషనింగ్‌కు 30 కోట్లు ఖర్చు అవుతుంది. గవర్నమెంటు ఈ డబ్బు ఎక్కడనుంచి తెస్తుంది — ధాన్యంమీదనే వేయాలి, లేదా సబ్సిడీగా పెట్టుకోవాలి. అంటే అర్థం ఏమిటి — మరొక పన్ను రూపంలో ప్రజల ముందుకు రావాలి. అసలు సమస్య పరిష్కరించడానికి దారి తీయకపోగా మరొక సమస్యను ఉత్పత్తి చేస్తుంది. ఇందాక శివయ్యగారు చెప్పారు అక్షరాల ఆ సమస్యను ఉత్పత్తి చేస్తుంది. దేశాన్ని అదే సమస్యకు దారి తీయడంకొరకే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన ఛాలెంజీచేసి సవాలు చేసి చెప్పినందుకు సంతోషం. రాజకీయ పార్టీగా ఉన్నపుడు ఏ సంక్షోభం వచ్చినా ఉపయోగించుకుంటాము, అది మా హక్కు అని open గా చెప్పినందుకు సంతోషం. అదే సమస్య. కలకత్తాలో రెండు నయాపైసలో, మూడు నయాపైసలో ధర పెంచినందుకు ట్రాములను తగలపెట్టినందువల్ల ఒక్క నయాపైస తక్కువ కాదు సరికదా ఆ loss కూడా దానిపైనే వేసుకుంటారు. రేషనింగ్‌వల్ల వచ్చే గందరగోళంలో ఈ ప్రభుత్వం ఉన్నందువల్ల ఆహార సమస్య పరిష్కారం కాదు అని ఒక రాజకీయ నినాదంకొరకు బహుశ వారికి తెలిసే drive చేస్తున్నారు. Administration మనతాయించుకోలేకపోతున్నామని వారికి తెలుసును. లంచగొండితనం, బ్లాక్‌మార్కెట్ ఎంత ప్రయత్నంచేసినా అరికట్టలేకపోతున్నామని వారికి తెలుసు అటువంటపుడు వాటిని సర్దుకుని, బాగుచేసుకుని ముందుకు వెళ్లడానికి మారుగా బ్లాక్ మార్కెటును లంచగొండితనాన్ని నేషనలైజ్‌చేయడం, అంటే దేశవ్యాపితం చేసినట్లయితే అందులో మంచి ఎవరూ బైటకుపోలేరు. తీవ్రమైన అసంతృప్తి గవర్నమెంటుమీద వస్తుంది అని దానిని politicise చేయడానికి తెలిసే చెబుతున్నారని అర్థంచేసుకోవలసి వుంటుంది. సామాన్యులు ఎవరో react అయినారు అని చెప్పారు. చైనావారు వస్తే ఆహారం పెడతారేమో, మంచిదే, రానీయాలని అన్నారనిచెప్పారు. That is where the cat is out of the bag. దేశంలో జరిగేది అదే. చైనాకు సహాయంగాకాని, పాకిస్థాన్‌కు సహాయంగాకాని, దేశంలో ఏ రాజకీయవాది నేరుగా ఈ system మంచిది

చెప్పరు. అట్లాచెప్పలేదు. దేశంలో ఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నంచేసి అసంతృప్తిని జాగ్రత్తగా ఉపయోగించుకుని అమాయకులైన ప్రజలను, ఇతర రాజకీయ opposition parties ఎట్లాగు ఉంటాయికనుక దానికి react కాకపోతే opposition అనిపించుకోవు కాబట్టి organised party కమ్యూనిస్టుపార్టీ ఒకటేకాబట్టి అటు లాక్కువెడతారు. అది రాజకీయ corollory. అన్నిదేశాలలోను జరుగుతోంది. ఈ దేశంలోను దానికి ప్రయత్నంజరుగుతోంది. ఆ విధంగా జరిగినపుడు, మేము ఎన్నిచెప్పినా చేయలేదు, అనేకసూచనలు సూచించాము—దానివల్లపరిష్కారం అవుతుందాకాదా అనేది వేరుసంగతి—దానికి total గా ఈ మార్పుచేస్తే వస్తుంది అనే ఆశచూపించి—అదివస్తే తరువాత చూస్తారు—అది ఎట్లాగూరాదుకాబట్టి రాలేదుకాబట్టి ఆహారసమస్యకు అంతిమ పరిష్కార మార్గం ఆహారం దొరకాలంటే అధికారంచేతులు మారాలి, అప్పుడే ఆహారంవస్తుంది అనడానికి దారితీయడానికి మాత్రమే statutary rationing, nationalisation of food trade అనే నినాదాలు చేపడుతున్నారు, వాటిని చేబడితే వచ్చే దుష్ఫలితాలు కూడా అర్థంచేసుకుంటే రాజకీయఫలితాలను అర్థంచేసుకోడం కష్టంకాదు అను కుంటాను, Chief Ministers ఏదో పాలసీ నిర్ణయిస్తారుకదా, ఈలోపల మనమే ఎందుకు quite contrary గా చెప్పడం అని కొందరు అన్నారు. దానిని నేను అంగీకరించను. ఢిల్లీలో వారు ఏమైనా చేయనివ్వండి, మన అభిప్రాయాలు నిష్పక్షపాతంగా నిర్మొగమాటంగా చెప్పవలసిందే, ఢిల్లీలోని పెద్దలు, రాష్ట్రపెద్దలు ఒక నిర్ణయంతీసుకుంటే దానిని అమలుచేయడానికి తప్పకుండా ప్రయత్నంచేస్తాము. ఢిల్లీలో ఏదో అనుకొంటున్నారుకనుక ఇక్కడ మాట్లాడకూడదు అనుకోడం సరియైనది కాదు. చర్చవచ్చినపుడు మాట్లాడడం తప్పుకాదు.

(*Mr. Deputy Speaker in the Chair*)

మనరాష్ట్రం total గాచూస్తే deficit state కాదు. ఇక్కడ total rationing ఎందుకో అర్థంకాదు. కొన్ని scarcity areas ఉన్నాయి. కొన్ని పట్టణాలలో peak months లో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు దొరక్కబాధపడతారు. ఇదే మన సమస్య. ఈ సమస్య పరిష్కారం చేయడానికి ఏ ఏ పట్టణాలలో జూన్‌నుంచి నవంబరువరకు ఇబ్బంది ఉంటుంది, ఏవి industrial areas, deficit upland areas అనేది ప్రభుత్వం systematic గా data పెట్టుకుని అక్కడ సప్లయి చేయడానికి ఒకరకమైన కంట్రోలు రేటు, విస్తృతంగా distribute చేయడానికి ఎంత stock కావాలో పెట్టుకోవడం, transport కు ఏర్పాట్లు చేసుకుంటే దానితో మనసమస్య పరిష్కారం అవుతుంది. మనం పెద్ద ఉపద్రవంలో పడవలసిన అవసరంలేదు. దేశానికికూడా ఈ రిజల్యూషను పనికిరాదని అభిప్రాయపడుతున్నాను. ఢిల్లీవారు ఏమి నిర్ణయిస్తారో తెలియదు. వారు నిర్ణయించిన తరువాత అవసరమైన దానిని అనుసరించవచ్చును. ఈ రిజల్యూషనుకి వాస్తవానికి ప్రస్తుత పరిస్థితులకు సంబంధంలేదు. ఏవోకొన్ని బాధలున్నాయి కాబట్టి ఇంకా విస్తృతమైన బాధలకు దేశాన్ని లాగడంకోసం తోడ్పడుతుందిగాని సమస్యను పరిష్కారంచేయడానికి తోడ్పడదు. ఈ రిజల్యూషను విత్‌డ్రా చేసుకోవాలని ఆ విధముగా విత్‌డ్రా చేసుకోకపోతే సభవారు త్రోసిపేయాలని కోరుతున్నాను మా ఊరికి సంబంధించి నంతవరకు నేను మాట్లాడేది ఎక్కువలేదు. మాఊరికి 18 లేక 19 షాపు

యిస్తారు. గూడూరికి కొన్ని కావలసివున్నాయి. రెండుమూడు నెలలు main ain చేస్తే తరువాత అవసరంలేదు. ఇక్కడ limit చేస్తున్నారు. దానిలోకూడా పాలటిక్సు పనిచేస్తున్నాయి. చిన్నచిన్న వ్యాపారస్థులు కంట్రోలురేటుకి అమ్మేపద్ధతిలో యివ్వండి. వారు అమ్మకపోతే Food Committee ఉంది, public ఉంది enforce చేస్తారు. ఎన్ని bags యిస్తున్నారో వెల్లడి అయేటట్లు బోర్డు పెడితే తప్పనిసరిగా check చేయడానికి వీలవుతుంది. Distribution చేయడంకూడా ఒక సంస్థకు monopoly యిస్తే—this also seems to be monopoly—ఆ లక్షణాలు దీనిలో తప్పవు. కో-ఆపరేటివు సొసైటీలలో ఉంచినా రాజకీయాలుంటాయి. మనిషి మనిషిగా behave చేస్తాడు. అది లేకుండా చేయడానికి ప్రయత్నంచేసి విస్తృతంగా పంచే ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ కె. నారాయణస్వామి (పొదిలి) :—అధ్యక్షా, రాష్ట్రంలో statutory rationing పెట్టాలనీ బంజరు భూములను పంచాలనీ ప్రతిపాదించిన అనధికార తీర్మానంగురించి నా అభిప్రాయం చెప్పదలచుకున్నాను. మనదేశంమొత్తం మీద shortageఉన్నప్పటికీ మన రాష్ట్రంలో మాత్రం shortage లేదు. దానికిగాను యితర రాష్ట్రాలలో ఎక్కడెక్కడైతే తక్కువఉందో అక్కడ సప్లయిచేయడానికి మన ప్రభుత్వంకూడా కొంత ఒప్పుకుంది. మంచిది. కేంద్రప్రభుత్వం వారు మనదగ్గర తీసుకోవడం జరుగుతోంది. రాష్ట్రంలో కొన్ని తరుగు ప్రాంతాలున్నాయి. పట్టణ వాసులకు ధాన్యం గ్రామాలనుంచి సప్లయిచేయవలసిన అవసరముంది. తరుగు ప్రాంతాలకు సప్లయిచేయడానికి procurement చేయడం జరుగుతున్నది. మన గవర్నమెంటు కేంద్రప్రభుత్వానికి ఒప్పుకున్నదే కాకుండా యితర రాష్ట్రాలకి వేరే మార్గాలద్వారా పోతూన్నందువల్ల దాదాపు ఆరులక్షల టన్నులు ఆ విధముగా పోతున్నందు వల్ల యిక్కడ scarcity ఉన్నట్లు కనిపిస్తున్నది. అందుచేత మన ప్రభుత్వం మన రాష్ట్రంనుంచి వేరే రహస్య మార్గాలద్వారా యితర రాష్ట్రాలకి ధాన్యం పోకుండా చూడడానికి check posts పెట్టారు. ప్రతి border గ్రామంలోను check posts పెట్టడానికి వీలులేదు. ఇప్పటికే ఎక్కువ పెట్టారు. గ్రామాలలోని ప్రజల సహకారం అవసరం. ఇక్కడనుంచి నిజామాబాదు జిల్లాలో మంజీరానది ఇవతలిగట్టుకి రాత్రికి రాత్రి 400 బస్తాలు చేరుతాయి. ఏరుదాటడానికి రెండు ఫర్లాంగులు మనుష్యులు మోసుకునిపోతారు; ఆవిధముగా వందల టన్నులు పోతున్నట్లు వినికిడి. అట్లాంటప్పుడు తెలియకుండా మనరాష్ట్రంలోనుంచి ధాన్యం యితర రాష్ట్రాలకు పోవడం జరుగుతున్నది. ఇక్కడ బియ్యం దొరకడం లేదని దానికోసం రేషనింగు కావాలని అంటున్నారు. Statutory rationingపెడితే యిప్పుడు దొరికే ధాన్యంకూడా దొరుకుతుందనే నమ్మకం లేదు. భయంకూడాఉంది. ఎందుకంటే రేషనింగు యిదివరకు ఒకసారి మన రాష్ట్రంలో అమలు జరిగింది. స్వతంత్రం వచ్చిన కొద్దిరోజులు మాత్రం జరిగింది. ఎంతోకాలం నడవలేదు. అప్పటికంటే యిప్పుడు ఎక్కువ మార్గాలు నేర్చుకున్నారు. ప్రభుత్వం పెట్టిన చట్టాలను వేరే మార్గాలద్వారా దాటిపోయి దొంగవ్యాపారం చేయడానికి మార్గాలు ఎక్కువ తెలుసుకున్నారు. అందువల్ల statutory rationing పెడితే ఇప్పుడు దొరికే గింజకూడా దొరకకుండాపోయే ప్రమాదంఉంది. అందువల్లstatutory rationing అమలు జరపడం ఏమాత్రం సరియైనదికాదు. మొన్న Food Minister గారు చెప్పడంతో

millets ఆటంకంలేకుండా యితర states కి పంపవచ్చునని చెప్పుచున్నారు. ఎందుకోసం అట్లాచెప్పినారోకాని మన రాష్ట్రంలోచాలాచోట్ల millets ఉపయోగించే ప్రాంతాలున్నాయి. మదరాసులో సజ్జలు ఎక్కువగా పశువుల కోసం ఉపయోగిస్తారు. ఎంత ఖరీదుకైనా కొనుక్కుపోతారు. Restriction లేనందువల్ల యిష్టంవచ్చినట్లు కొనుక్కుపోతారు. అందువల్ల కొరతఏర్పడింది. కాబట్టి మన రాష్ట్రంలో మిల్లెట్సు యిక్కడే ఉండేటట్లు చేయాలి. ఇప్పుడైనాసరే ఉన్న millets ను పోకుండా చేయవలసిన అవసరం ఎంతయినాఉంది. దానిగురించి చాలా జాగ్రత్తపడవలసి ఉన్నది. ప్రస్తుతంఉన్న గడ్డుపరిస్థితులలో millets అయినా దొరికితే బియ్యం కోసం ఆశించేవారు ఎక్కువఉండరు. అందుచేత millets ఈ రాష్ట్రంనుంచి బయటకు పోకుండా నిలబెట్టాలి. ఇప్పుడున్న check posts దగ్గర special staff ను పోలీసువారిని తెలివిగా, నమ్మకంగా పనిచేసేవారిని వేసి దొంగరవాణాలేకుండా నిర్బంధించితే రాష్ట్రంలో ధాన్యం ప్రజల అవసరాలకు సరిపోతుంది. కాబట్టి statutory rationing అమలు జరపాలనుకోవడం అవసరం లేదు. బంజరు భూములు విషయం ఒకటిఉంది. బంజరుభూములను గురించి ఈ మధ్య ఉత్తర్వులు యిచ్చారనుకున్నారు. మిలిటరీ వారికోసం బంజరుభూములను పట్టాలకు యివ్వకుండా ఆపేయడం జరిగింది. ఇప్పటికైనా తొందరగా అమలుజరిపి వెంటనే బంజరుభూములు పట్టాలు యిస్తే ఎవరైనా సాగుచేసుకొనడానికి అవకాశం ఉంటుంది. అధికాహారోత్పత్తి జరుగుతుంది. ఇప్పుడున్న ధాన్యం రహస్యంగా యితర రాష్ట్రాలకు పోకుండా చేయగలిగితే రేషనింగు అవసరం ఉండదు. ఇక్కడ ప్రజలు ఎక్కువ బాధ పడవలసిన పనిఉండదు. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— అధ్యక్షా, రేషనింగు విషయమై వివిధమైన అభిప్రాయాలున్నవి. ఇప్పుడేకాదు. గత 20 సంవత్సరాలైకూడ రెండవ ప్రపంచ యుద్ధము వచ్చిన తరువాత 3, 4 సంవత్సరాలు మనదేశములో రేషనింగు అమలు పరచినపుడు దేశములో వచ్చిన అనుభవాన్ని బట్టి ఇపుడు అభిప్రాయాలలో అనేక భేదాలు రావడము సహజము. అయితే రేషనింగ్ అనేది ఏదయినా ప్రత్యేక అవసరము వచ్చినపుడు, దేశములో ఉత్పత్తి తక్కువ అయినట్లయితేను, ఉత్పత్తి తక్కువ కాకపోయినా దేశములో కావలసిన సరుకులు దొరకకపోతే రేషనింగు అనేది అవసరము. సవ్యముగా నడిపించగలమా లేదా అనేది రెండవ సమస్య. ఇపుడు 5% ఉత్పత్తి తక్కువ అంటున్నారు. ఈమధ్య 3% రాళ్లు కలపవచ్చునని చెప్పారు. దానివల్ల ఉత్పత్తి కొంతవరకు సర్దుకుపోతుంది అనుకోండి. Godowns లో చాల మట్టుకు పోతోందని అన్నారు. అదీగాక 5% కి సరిపోయినది మనము import చేస్తున్నాము. మన ఉత్పత్తి మనము దిగుమతి చేసుకొనే సరుకులు సరిపోతున్నదా లేదా అని మనము లెక్క ప్రకారము చూసుకొంటున్నాము. విదేశ ఓడలకు సంవత్సరానికి 20, 25 కోట్లు కిరాయి ఇస్తున్నాము. పంట అభివృద్ధి చేసుకోవాలి. ఏదయినా ప్రాజక్టులకు డబ్బు కావాలంటే సరిపోవడము లేదు కాని విదేశీ ఓడలకు కిరాయిగా 20, 25 కోట్లు ఇస్తున్నాము. మన దేశములో కావలసినంత సరుకు వుంది. ఉత్పత్తి దిగుమతి రెండు కలిపినట్లయితే మనకు సరిపోతూనే వుంది. సరిపోతున్న సరుకులను సవ్యముగా పంపిణీ ఏ విధంగా చేయడము అని. ఇప్పుడు జరుగుతున్న

పద్ధతి సవ్యముగా లేదని ఒప్పుకొన్నారు. ఆ కారణముచేత కొందరు రేషనింగ్ కావాలని అంటున్నారు. పాత అనుభవాన్ని బట్టి రేషనింగ్‌వల్ల, కంట్రోల్సువల్ల వచ్చిన అవినీతి ఏదయితే వుందో—అవినీతి డబ్బు మూలమైనదే కాదు—మంచి సరుకు దొరకక పోవడము అనేది, సరిపోయినంత దొరకకపోవడం, ఈ ఇబ్బందులుండడమువల్ల కొంతమంది రేషనింగ్ వద్దు అంటున్నారు. నా ఉద్దేశ్యము వేరే ఒక విధమైన పద్ధతి 1946 సంllలో చెన్నపట్టణములో రాజ్యము ఏర్పాటు చేసినపుడు మొట్టమొదట ముఖ్యమంత్రిగావున్న ప్రకాశంపంతులుగారు ఒక పద్ధతి ఏర్పాటుచేశారు అది మలబారు జిల్లాలో అమలులో వుంది అంతా సవ్యముగా జరిగింది. అందరూ సంతృప్తితో వుండేవారు. అది కృష్ణా, గోదావరి, గుంటూరు, జిల్లాలలో అమలు జరుపుదామని ఏర్పాటు చేసేసరికి ఈ స్కీము వుండడమువల్ల మధ్యవర్తులకు దెబ్బ తగలడమువల్ల వారంతా ఏకమై, అది ఒక పరికరముగా వినియోగించి ప్రభుత్వాన్ని పడగొట్టారు. ఏ స్కీమువల్ల ప్రభుత్వము పడిపోయినదో దానిలో కొంత మంచి వుంది, పెట్టుబడి దారులు, మధ్యవర్తులు కలిసి కంట్రోల్డ్ వస్తువుల పంపిణీ పద్ధతిలో చేసిన పద్ధతిని ఎదిరించి ప్రభుత్వాన్ని పడగొట్టారు. ఆ పద్ధతి మనవిచేస్తాను.

మలబారు జిల్లా అంతా 117 భాగాలుగా విభజించడము జరిగింది. కృష్ణా, గోదావరి ఇతర జిల్లాలలో ఆ విధంగా చేయడానికి ఏర్పాట్లు జరిగినవి అందులోవున్న ఉత్పత్తిదారులు, వినియోగదారులు యావన్మంది సభ్యులవుతారు. అక్కడ ఉత్పత్తి అయిన సామాను ఆ భాగములోవున్న producers-cum-consumers society కి ఇచ్చి తీరాలి. వారు ఇతరమైన ఏరియాలో మెంబర్సు కాకూడదు. ఏ ఏరియాలో ఉత్పత్తి అయిన సామగ్రి ఆ ఏరియాలోనే వుంటుంది. ఈ కోఆపరేటివ్ సొసైటీలకు ఫైనాన్సు అంతా గవర్నమెంటే ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వము వారియొక్క సెంట్రల్ బ్యాంకు ద్వారాగాని, మరొక పద్ధతినగాని ఈ producers-cum-consumers co-operative society కి ఉత్పత్తి అయిన సామగ్రిని కొనడానికి ఎంత డబ్బు కావాలో, ఎన్ని కోట్లు అయినాసరే సప్లై చేస్తారు. ఉత్పత్తి అయిన వెంటనే ఉత్పత్తిదారులు ఆ సొసైటీ యొక్క గోడౌన్స్‌కి తీసుకొని అప్పగిస్తారు. దానికి ఇవ్వవలసిన ఖరీదు ఎంత అయితే వుందో ఆ నిర్ణయించిన దానిలో నూటికి 90 వంతులుగాని, 95 వంతులుగాని వెంటనే ఉత్పత్తిదారులకు ఇవ్వడము జరుగుతుంది. అనగా ఒక జిల్లాను 117 భాగాలుగా ఏర్పాటు చేసినట్లయితే ఉత్పత్తిదారులు తమ సామాను చాల దూరము పట్టుకొని వెళ్లక్కరలేదు. దానిని multipurpose society చేసే ఉద్దేశ్యముగా వుండేది. ఉత్పత్తిదారులు తమకు కావలసిన మిగిలిన సామగ్రి ఈ సొసైటీలోనే సప్లై చేయడము జరుగుతుంది. అందుచేత అది producers-cum-consumers cooperative society ఉత్పత్తి చేసిన సరుకులు తీసుకొని వారికి వెంటనే డబ్బు ఇస్తారు. వారికి కావలసిన డబ్బు ఇప్పుడు సివిల్ సప్లైస్ డిపార్టుమెంటుకు ఏ విధంగా 14 కోట్లు అనో, 20 కోట్లు అనో ఇస్తున్న విధముగానే advance చేస్తారు. దగ్గర దగ్గర 100 సొసైటీలుండడమువల్ల దూరముగా వెళ్లక్కరలేదు. ఎవరూ corner చేయడానికి వీలుండదు. ఎవరూ కూడ హెచ్చు అయిన డబ్బుతో కొనడానికి వీలువుండదు. పంట తక్కువగావున్న ప్రాంతాలకు సరుకును తీసుకొని వెళ్లవలసి వచ్చినపుడు producer గాని, మధ్యవర్తిగాని తీసుకొని వెళ్లడానికి అవకాశము వుండదు. ఈ

ఏర్పాట్లు అన్నీ ఈ సొసైటీలద్వారానే. ఈ సొసైటీలన్నింటికి పెద్ద సొసైటీ వుండడమువల్ల, ప్రభుత్వము వుండడమువల్ల ఇక్కడ ఉత్పత్తి అయిన సామాను ఎక్కడ అవసరము వుంటుందో అక్కడకు గవర్నమెంటు అక్కౌంటులోనే కావలసినచోటకు వెడుతుంది. Black market వుండదు. cornor చేయడానికి, hoard చేయడానికి అవకాశం వుండదు. కాని దానివల్ల మధ్యవర్తులకు దెబ్బ తగిలింది. పెట్టుబడిదారులు దెబ్బ తిన్నారు. మన జిల్లాలలో ఏర్పాటు చేసేటపుడు వారంతా ఏకమై లెజిస్లేచరులోని చాలమంది సభ్యుల యొక్క అభిప్రాయాలను మార్చగలగడముచేత ఆ స్కీము అంతా పోయింది. Controlled articles అన్నింటికి ఆ పద్ధతి మంచిది అని మనవిచేస్తున్నాను. Statutary rationing కావాలి. ప్రభుత్వానికి న్యాయమైన యంత్రాంగం వుండి, సరిగా ఎవరి ఇంటికి కావలసిన సామాను, మాకు 14 ఔన్సులు ఇస్తారో, ఎంతో నిర్ణయించినది మా యింటికి చేర్చినట్లయితే తప్పకుండా రేషనింగ్ పెట్టించండి. అంతకన్న గొప్పదైన కార్యము ఏమీలేదు. లేకపోతేనా కాలమంతా దుకాణానికి వెళ్లి సామాను ఎక్కడుందో చూసుకోడానికే వ్యర్థమవుతుంది. మానవ స్వభావము తెలుసు. ప్రభుత్వానికి వున్న సిబ్బంది ఎటువంటిదో తెలుసు. ప్రతిరోజు చూస్తూనేవున్నాము. ప్రభుత్వానికి వున్న సిబ్బంది న్యాయముగా పనిచేయడము లేదని ప్రతిరోజూ చూస్తూనే వున్నాము. ఇప్పుడు కొత్తగా వచ్చిన food corporation కి ఏమీ సాధ్యము కాకుండా వుంది. నాకు వున్న భోగట్టా ప్రకారం 3500 బస్తాలురోజూ ఇవ్వవలసిన చోట 1500 బస్తాలు కూడ distribute చేయలేకపోతున్నారు. Food Corporation వారు కొన్ని పద్ధతులు పెట్టుకొన్నారు. వీరంతా చీటీలు పట్టుకొనడం, అవన్నీ వ్రాసేసుకోవడము, వెనుకకు, ముందుకు వ్రాసుకొనడములో 1500 బస్తాలుకూడ distribute చేయలేకుండా వున్నారు. దుకాణముదగ్గర మనుష్యులు ఎంతసేపో నిలబడ వలసివస్తున్నది. నిలబడడమేగాక ఆరోజు బియ్యము దొరకక వెళ్లిపోవలసివస్తున్నది. మరునాడు ఆఫీసుకు శలవుపెట్టి అక్కడకు వెళ్లవలసివస్తున్నది. ప్రతిచోట వున్న ఇబ్బందే అది. రేషనింగ్ అనేది కాగితముమీద ఆకర్షణీయముగా వుంటుంది. కాని మన దేశములో వున్న పరిస్థితులవల్ల అది చాల కష్టము. Processed article అయితే ఇంతకన్న చాలసులభము. ఇంగ్లాండులో బాగా succeed అయినది అన్నట్లయితే యుద్ధ సమయములో ఇక్కడకూడ succeed అవుతుంది. యుద్ధం వచ్చి మీదపడినట్లయితే, పెద్ద pressure మనమీద వున్నట్లయితే, ఏ ఇబ్బందులనైనా మనుష్యులు సంతృప్తి కరంగానే అంగీకరిస్తారు. కాని అటువంటి పరిస్థితులు లేనప్పుడు, దేశంలో మనకు కావలసిన ఆహారదాన్యాలు వున్నప్పుడు కేవలం డిస్ట్రిబ్యూషన్ మెషినరిలో వచ్చిన ఫాల్ట్‌వల్ల భరించాలంటే భరించటం కష్టం. రేపు మిలటరీ రాజ్యం ఏర్పాటు అయితే మూడు రోజుల్లోనో, మూడు మాసాల్లోనో తప్పకుండా succeed అవుతుంది కాని ఇప్పుడున్న పద్ధతులపై succeed కావటం కష్టం. ఇప్పుడు ప్రతిచోటనుండి remarks వస్తున్నాయి. నేను officials ను కాని, nonofficials ను కాని కష్టపెట్టటానికి ఈ విషయాలు చెప్పటం లేదు. ఏ officer విషయంలో కాని, డిస్ట్రిబ్యూషన్ మిషనరీ క్రింద వున్న సిబ్బంది విషయంలో ప్రభుత్వానికి మంచి reports వచ్చాయేమో

మాకు చూపండి. ఎక్కడకు వెళ్ళినా ఏదో విధమైన అవినీతి ఆరోపణంతో, నిండిన సిబ్బంది-ఆ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇక quality చూస్తే మాకు ఎటువంటి బియ్యం వస్తున్నాయో, గవర్నమెంటు కంట్రోల్ షాపులలో ఎటువంటి బియ్యం వస్తున్నాయో అందరకూ తెలుసు. మనం quality ని కంట్రోల్ చేయలేము. రేషనింగ్ టైములో, కంట్రోల్స్ టైములో ఇంతకన్న హెచ్చు అయిన, బలవత్తరమైన అధికారం వున్న బ్రిటీష్ గవర్నమెంటు వున్న రోజుల్లోకూడా ఆఫీసర్లు కంట్రోలు చేయలేకపోయారు. కంట్రోలు చేసినకొద్దీ వారి మేడల అంతస్థులు పెరిగాయి తప్ప మనకు మంచి బియ్యం రాలేదు. మంచి బియ్యం రాకపోవటమేగాక కావలసిన బియ్యంకూడ దొరకలేదు. ఐడియాలిస్టిక్ అయిన రేషనింగ్ మంచిదా, లేదా, కంట్రోల్స్ మంచివా చెడ్డవా అనే పద్ధతి మాని నేను చెప్పేంది-వారు చెప్పే టోటల్ రేషనింగ్ అనేది వారు టోటల్ ఫ్రీడమ్ అనేది కాకుండా ఈ రెండింటికి మూడవ పంథా టోటల్ అయిన పద్ధతి ఇష్టమైన చోటికల్లా వెళ్ళటానికి వీలులేదు. హైదరాబాదుకు రావలసిన ధాన్యం మరొకచోటికి వెళ్ళటం కాని, విశాఖ పట్టణంకు రావలసిన ధాన్యం మరొకచోటికి వెళ్ళటం కాని జరగనే జరగదు. ఎప్పుడైతే జోన్స్-విశాఖపట్టణం జిల్లాకాని, గుంటూరు జిల్లాకాని, మూడు భాగాలు చేశామో అక్కడ వున్న ప్రొడ్యూసర్స్, కన్స్యూమర్స్ దానిలో members అవుతారు. దానిలో వున్న ఉత్పత్తి మరో చోటికి వెళ్ళటం ఇంతకంటె హెచ్చుగా కంట్రోలు చేయవచ్చు ఈ సొసైటీ అభివృద్ధి కావాలనటంవల్ల, మరొక సొసైటీవారికి ఇంటరెస్ట్ కలుగచేయకపోవటంవల్ల అక్కడ వున్నదంతా అక్కడికే వచ్చి ఎక్కడ తరుగు ప్రాంతం వుంటుందో అక్కడకు గవర్నమెంట్ సివిల్ సప్లయి డిపార్టుమెంట్ వాటిని రవాణా చేసే ఏర్పాటు కలుగచేయటంవల్ల ఇక్కడవున్న హోర్డింగ్, ఇక్కడ వున్న ఇబ్బందులు చాలావరకు తగ్గిపోటానికి cent p rcent కాకపోయినా నూటికి 99% తగ్గటానికి అవకాశం వుందని మనవిచేస్తున్నాను. మరొకమారు కాగితాల్లో వున్న పాత స్కీములన్నీ- మలబారు జిల్లాలో అమలులో వుంది-పాత స్కీములన్నీ లాగి, study చేసి అమలులోపెట్టటానికి అవకాశం వుందేమో చూడండి.తప్పకుండా హెచ్చు అయిన కంట్రోలుకు, హెచ్చు అయిన హోర్డింగ్‌కు స్థానంవుండదు. మధ్య వర్తులుపోతారు. మధ్యవర్తుల ఇబ్బంది లేకుండా-ఇప్పుడున్న పరిస్థితి సవ్యమార్గంలోకి వచ్చేవరకు, సరుకును హాండిల్‌చేసేవారిలో కొంత నీతి, సాంఘికన్యాయదృష్టి వచ్చేవరకు ఇటువంటికంట్రోల్ వుండవలసిందే. నేనుచెప్పేది స్టాట్యుటరీ రేషనింగ్ కంటే హెచ్చుఅయిన కంట్రోలు. ఇంత freedom వున్నట్లయితే అక్కడ వున్న ఉత్పత్తిదారులకు, వినియోగదార్లకు సరకుఉత్పత్తి అయినవెంటనే ధరవస్తుంది. వారి సరుకుకు మార్కెటింగ్‌పూచి అంతే. ఈసొసైటీ undertake చేస్తుంది కాబట్టి బాగా ఆలోచించవలసిందని మనవిచేస్తున్నాను. దానికి ఉదాహరణచెబుతాను. ఒకపద్ధతికోసమే చెబుతున్నాను. కాఫీబోర్డులో 25, 30 కోట్లకన్నా హెచ్చుసామానులేదు. కాని అక్కడిపద్ధతి- కాఫీఅనేది ఉత్పత్తిఅయినవెంటనే ఆ సరుకు grower దికాదు. అది Coffee Board దే అవుతుంది. గింజలాగేసరికి Coffee Board ది అవుతుంది. వారు చేయవలసింది ఏమిటంటే- Coffee Board యొక్క డిపోలు ప్రతిచోట దగ్గరదగ్గరగా వుంటాయి. Grower తీసుకువచ్చి deliver చేసినతరువాత వెంటనే ముందుగా ఏర్పాటుచేసిన ఖరీదులో నూటికి 85% అక్కడికక్కడే ఇచ్చేస్తారు. కాబట్టి వాడికి

సంతోషం. Coffee grow అయినవెంటనే తీసుకువచ్చి ఇచ్చి వెళ్ళిపోతాడు. Coffee రెగ్యులర్‌గా 15 రోజులకొకసారి ఆక్షన్ చేస్తారు. ఆక్షన్ ఎంతఖరీదువస్తుందో దానిని growers కు distribute చేస్తారు. Coffee Board ఖర్చుకు కొంతపర్సంటు allow చేసి వుంటుంది. మిగిలినదంతా ఆక్షన్‌లో ఎంతడబ్బువస్తుందో internal sales కాని, external sales కాని- తిరిగి grower కు వెడుతుంది కనుక grower కు complaint లేదు. దగ్గర డిపోలువుంటాయి. Producer cum-consumer Cooperative societies ఏర్పాటుచేసినప్పుడు సరుకు ఏమిఅవుతుందనే పూచిఅక్కరలేకుండా నిర్ణయించినఖరీదు అతనిచేతిలోనికి వస్తుంది. కాబట్టి ప్రొద్దున సామాను బండిలో తీసుకురాగానే సాయంత్రం ఏఖర్చులేకుండా డబ్బుతీసికొంటాడు. ఇప్పుడు కమీషనర్ ఖర్చులు హెచ్చువస్తూవుంటాయి. అనకాపల్లి మార్కెటుకు ధాన్యంకాని బెల్లంకానివస్తే మామూలురేటు 7-00 వుంటే సాయంత్రం డబ్బు 4-00, 5-00 చేతికిరావటం కష్టంఅవుతున్నది. ఇవ్వవలసిన మామూళ్లు, తీసికోవలసిన తరుగు బళ్ళ మధ్యవున్న సాదరుఖర్చులు ఎక్కువగావుంటాయి. ప్రొడ్యుసర్ కమ్ కన్స్యూమర్ కోఆపరేటివ్ సొసైటీలలో వుండటానికి అవకాశాలుతక్కువ. ఉత్పత్తిదారులు, వినియోగదారులు కూడా దానిలో members. అందులో వచ్చేలాభం దమ్మిడీకాని రెండునయాపైసలుకాని వారికే డివిడెండ్‌క్రింద వెడుతుంది. ఎప్పుడైతే ఈకంట్రోల్డ్ ఆర్టికిల్స్ అన్నిటిమీదా కూడా ఈవిధంగా సవ్యమైన distribution system లేదు. కనుక ఇదివరకు మనం ప్రయోగించినపద్ధతిని ఆలోచించవలసిందని నేనువిజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ సి. విఠల్‌రెడ్డి (నర్సాపూర్): —అధ్యక్షా. ఆహారసమస్య చాలాప్రధానమైన సమస్య. ఈసమస్యను 16 సంవత్సరాలనుండి మనదేశాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించిందని చెప్పారు. కొందరుసభ్యులు విదేశాలనుండి మనం ప్రతిసంవత్సరం 80 కోట్ల రూపాయల ధాన్యం తీసుకురావలసి వస్తున్నది. ఇక్కడ భూములులేకకాదు, రైతులులేకకాదు. ఉత్పత్తి పెరగకపోవటానికి కారణాలేమిటని మనంఆలోచించాలి. అసలు అంచనావేయటంలో, ఏవిధంగా solve చేయాలన్న విషయంలో భేదాభిప్రాయాలువున్నాయి. అందువల్ల ఈసమస్యను 17 సంవత్సరాల నుండి ఈప్రభుత్వం పరిష్కరించలేకపోతున్నది. ప్రధానంగా రైతుఉత్పత్తిని పెంచాలంటే అతని standard పెరగాలి. అతనిఆర్థికపరిస్థితి బాగుపడాలి. ఈనాడురైతు వ్యవసాయతరుణంలో తనకుఅవసరమైన పెట్టుబడిని పెట్టుకోలేక, ఉత్పత్తిని పెంచలేక పోతున్నాడు. అందుకు కొన్నిసదుపాయాలు రైతుకు కలుగచేయాలి. కొండయ్యగారు భూసంస్కరణలు, భూసంస్కరణలు అంటారు. భూసంస్కరణలు చేయకపోయినా, భూమి ఎవరిదగ్గరవున్నా సేద్యం అవుతున్నదికదా, పంటలు పండుతున్నాయి కదా, దానివల్ల పరిష్కారంఅవుతుందా అనిఅడిగారు. 1,000 ఎకరాల భూస్వామి వుంటాడు. అతను ఎంతపండిస్తాడు? 10 ఎకరాలు సేద్యముచేసే భూస్వామి ఎంత పండిస్తాడు? ఇది మనముఆలోచించాలి- 1,000 ఎకరాలువున్న భూస్వామి సక్రమంగా పండించలేడు. పదిఎకరాలు, అయిదుఎకరాలున్న భూకామందు ఎకరానికి ఎంత వుత్పత్తిచేస్తాడో 1,000 ఎకరాల భూస్వామి అంతవుత్పత్తి చేయలేడు. మనదేశంలో 5% పెరిగితే మనము వుత్పత్తిని అందుకోగలమంటారు. ఈనాడు భూసంస్కరణలు చేయనికారణముచేత భూములన్ని భూస్వాములచేతులలో వున్నాయి. భూమిలేనివారికి

పంచియిచ్చినట్లయితే ఉత్పత్తిపెరుగుతుంది. వారు కష్టపడుతారు. ఉత్పత్తిపెరగాలంటే గ్రామాలలోవున్న వడ్డీవ్యాపారులదోపిడీ పోవాలి. అది విపరీతంగావుంది. గుప్తధనము వుంది. ప్రభుత్వానికి తెలుసు- వడ్డీవ్యాపారస్తుల దోపిడీలనుండి రైతులవిముక్తి కావాలి. ప్రభుత్వము పెట్టిన సహకారసంఘాలు సక్రమంగా పనిచేయడములేదు. వీటిపరిస్థితి చాలాఅధ్వాన్నముగావున్నది. దుబారాలేని సహకారసంఘాలులేవు. మార్కెటింగు సొసైటీలలోకూడా దుబారాఅవుతున్నది. రైతులకు అప్పులుయిచ్చినా మళ్ళీ రైతుల దగ్గరనుండి ఏ అధ్యక్షుడో వసూలుచేస్తూ తిరిగి బ్యాంకులో కట్టనందున రైతులకు అప్పులు దొరకని ఉదాహరణలు ఎన్నోవున్నాయి. సహకారసంఘాల విషయములో కఠినమైనచర్యలు తీసుకోవలసిన అవసరముంది. సహకారసంఘాలలో దుబారాచేసిన వారిమీద కఠినమైన చర్యలు తీసుకున్ననాడే యీరైతులకు కాస్తఅప్పుదొరికే అవకాశం ఉంటుంది. దుబారాచేసే వారిపైన చర్యలుతీసుకోకుండా వారిని కాపాడుతుంటే యీసమస్యలు పరిష్కారముకావు. రైతుల standard పెరుగాలంటే వారిని వడ్డీవ్యాపారస్తుల దోపిడీనుండి విముక్తిచేయాలి లేకపోతే వుత్పత్తిపెరుగదు. అలాగే, వారు టోకువ్యాపారస్తుల దోపిడీకి ప్రతిదినము గురిఅవుతున్నారు ప్రభుత్వము వారుకూడా టోకువ్యాపారస్తుల దోపిడీ పోవాలంటున్నారు. 17 సంవత్సరాల పరిపాలనలో వారిదోపిడీని ఏమైన తగ్గించారా ? కనీసం తగ్గించడానికి ప్రయత్నించారా ? కించిత్తు అయినా యిప్పటికి చేయలేదు—ఇప్పటికికూడా టోకువ్యాపారస్తుల దోపిడీనుండి రైతులను విముక్తిచేసిన ఒక ఉదాహరణను యీ కాంగ్రెస్ ప్రభుత్వము యివ్వజాలదు. ఈ టోకువ్యాపారస్తులు రైతుదగ్గర తీసుకునేప్పుడు ఒక ధరయిచ్చి ఆ ధాన్యమును దాచి తరువాత విపరీతమైన ధరలకు అమ్ముతున్నారు- ఈ ప్రభుత్వము ఆ పద్ధతిని ఆపలేకపోయింది—వారిని టోకువ్యాపారస్తుల దోపిడినుండి విముక్తిచేయాలి. రైతుకు గిట్టుబాటు ధరయిచ్చి ప్రభుత్వమే కొనాలి. ప్రభుత్వము ఆ వ్యాపారాన్ని జాతీయంచేయాలి—టోకువ్యాపారస్తుల, వడ్డీ వ్యాపారస్తుల దోపిడినుండి రైతును విముక్తిచేయనిదే ఆహారసమస్య పరిష్కారము కాదు. అది ప్రధానముగా ఆలోచించాలి. ఇంకోప్రధాన సమస్య బంజరుభూములు. వాటిని పంచాలి. ఎన్నో సంవత్సరాలనుండి రైతులు, కూలీలు ఆ బంజరుభూములలో సేద్యముచేసుకుంటున్నారు. కాని వారికి ఇంతవరకు పట్టాలు యివ్వడంలేదు—పట్టాలు యివ్వడానికి యీ ప్రభుత్వము ఎన్నో ఆటంకాలు పెడుతున్నది – ఎన్నికలు సమీపించగానే రైతులకు పట్టాలు యివ్వాలని, ఎన్నికలు అయిపోయిన తరువాత పట్టాలు యివ్వనవసరములేదని ఎన్నో జి.ఓ.లు జారీచేయడం జరిగింది. పట్టాలు యివ్వడము ఎంతో అవసరము. ఇకపోతే యీ 17సంవత్సరాలలో Black-market. ఎంతపెరిగిందో పూర్వం చరిత్రచూస్తే అంతపెరగలేదు ప్రతివస్తువుకు Bl-ck-market ఉదాహరణకు నూనెవిషయము తీసుకోండి. రెండు నెలలక్రింద రూ. 2 లకు కిలోవుంటే యీనాడు రూ. 3-50 లకు వుంది. ఆ నూనెలో యింకో నూనెకలిపి కల్తీచేసి విపరీతమైన ధరలకు అమ్ముకోవడానికి ప్రయత్నముచేస్తున్నారు. బియ్యము విషయములో చూడండి. ఏదైనా ప్రభుత్వము నిర్ణయించినధరలకు ఎక్కడైనా దొరుకుతుందా ? ప్రభుత్వము ఏమైన చర్యలు తీసుకుంటుందా ? ఉదాహరణకు చెబుతాను—ఆహార ధాన్యాలను ఎక్కువగా కూడబెట్టినవారిని యించుమించుగా 50, 60 మందిని మెదక్

డిస్ట్రిక్టు, నర్సాపూర్‌లో—కలెక్టరుకు పట్టిస్తే వారిపైన చర్యలు తీసుకునే బదులు కేసులు withdraw చేశారు. ఒక యిద్దరికీతప్ప ఎవరికి శిక్షలుపడలేదు. Challan చేసిన తరువాతకూడా వాపసుతీసుకున్న వుదాహరణలున్నాయి. కూడబెట్టినవారిపైన బ్లాకు మార్కెటుదారులపైన వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటున్నారా ? ఏ గ్రామములో నైనా ప్రభుత్వము నిర్ణయించిన ధరకు సరుకుదొరుకుతుందా ? కిరోసిన్ ఎక్కువ ధరకు అమ్మకూడదని ప్రభుత్వముచెప్పింది. గ్రామాలలో రూ. 15లకు రూ. 18లకు ఒక డబ్బా అమ్ముతున్నారు. ప్రభుత్వమువద్ద stock వుంది. ధరలు పెంచినవారికి వ్యతిరేకంగా వెంటనే చర్యలు తీసుకోవాలి. దీనికై ప్రభుత్వము కొంత సిబ్బందిని పెట్టారు. వారేమైన చర్యలు తీసుకొంటున్నారా ? అంటే అదేమీలేదు. వారు యిష్టమొచ్చిన ధరకు అమ్ముతున్నారు — అడిగేవారులేరు. 17 సంవత్సరాలనుండి యీ ప్రభుత్వము black-market ను అరికట్టడానికి కనీస చర్యలనైన తీసుకోలేదు. ఈ సంవత్సరము ఉత్పత్తి పెరగాలి అంటున్నారు. కాని ఉత్పత్తి పెరుగదని గ్యారంటీగా చెబుతున్నాను. మళ్లీ సంవత్సరము ఆహారము విషయములో యింకా దుర్భరపరిస్థితులను ఎదుర్కోవలసివస్తుంది. సకాలములో రసాయిన ఎరువులులేవు. ఉత్పత్తి ఎలా పెరుగుతుందో నాకర్థముకావడములేదు. ఆంధ్రప్రదేశ్‌లో రెండులక్షల టన్నుల రసాయన ఎరువుల అవసరముంటే యిప్పటికి 60 వేల టన్నులు మాత్రమే వచ్చాయి. మళ్ళీ సంవత్సరము ఉత్పత్తి తగ్గిపోయింది. ఈ సంవత్సరము తగ్గిపోతుంది — ఆహారకొరతను ఎదుర్కోవలసి వస్తుంది. ఈ విషయమై ప్రభుత్వము ఆలోచించాలి. ఈ సంవత్సరము జిల్లామార్కెటింగు సొసైటీలద్వారా ధాన్యము సేకరించి, నిర్ణీతధరలకు రైతులదగ్గఱనుండి ఖరీదుచేసి stock పెట్టి ఎక్కడైన ఆహారకొరత ఏర్పడినట్లయితే వెంటనే అక్కడికి ధాన్యము ఎగుమతి చేయాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వము నిర్ణయించింది— మార్కెటింగ్ సొసైటీస్ సక్రమంగా పని చేయడంలేదు. మెదక్ జిల్లాలో కొన్ని branches పెట్టారు. ప్రభుత్వంనుంచి ఆ బ్రాంచెస్‌కి 6 లక్షలు యిచ్చారు. ప్రభుత్వం కొన్ని stocks పెట్టాలని యీ 6 లక్షలు తీసుకుని కొన్ని గ్రామాలలో మధ్యలోనే sub-godowns పెట్టారు. రైతునుండి ధాన్యం ఖరీదుచేయడం జరిగింది. మనకు సమీపంలోవున్న హైదరాబాదుకు ఎగుమతి చేయడంలేదు. ఈ సబ్ గోదాములలో వుంచి బియ్యం చేసి, నర్సాపురంనుండి 100, 110 మైళ్లున్న జహీరాబాద్‌కు ఎగుమతి చేయడం జరిగింది. కాని 30, 35 మైళ్ళలోవున్న హైదరాబాదుకు పంపించలేదు.

శ్రీ ఎం. బాగారెడ్డి:— ఇప్పుడు జహీరాబాద్‌కు కొత్తగా యివ్వడంలేదు. జహీరాబాద్ డెఫిసిట్ ఏరియా కలెక్టరు పర్మిషన్ యిస్తే 500 బస్తాలు పంపించారు. అంతేగాని అక్కడ గోడౌన్సులో stock పెట్టలేదు. అదంతా పొర్శని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—వాళ్ళు ఆథెన్‌టిక్‌గా చెప్పలేదు. వదంతి అన్నారు.

శ్రీ విఠల్‌రెడ్డి:— పొర్శల్ అంటున్నారు. మెదిపల్లి బ్రాంచిలో ధాన్యం సేకరించి గౌడౌన్సులోపెట్టి బియ్యంచేసి, జహీరాబాద్‌కు తీసుకుపోవలసిన అవసరం ఏమి ఏర్పడినది. నర్సాపురంలో నాముందునుంచి లారీ బియ్యం పోయాయి.

అలాగే కొడిపల్లినుండి వెళ్ళాయి. వదంతి అన్నారు. మొత్తం ధాన్యం సేకరించి అక్కడ గోదాములలో స్టాక్సుపెట్టి బ్లాక్ మార్కెట్ చేసే అవకాశం వున్నది. కలెక్టరు గారు అక్కడ కరువు ప్రాంతమని చెప్పారని తీసుకుపోతున్నారన్నారు. జెహిరాబాద్, సిద్దిపేట కరువు ప్రాంతాలు. జెహిరాబాద్‌లో, మెదక్‌లో, నర్సాపురంలో వర్షాలున్నాయి. సిద్దిపేటలో వర్షాలు లేవు. ఇది చూచినట్లయితే వారు చెప్పింది కాదు. వృధాగా 100, 200 మైళ్ళు తీసుకుపోయి stock పెడుతున్నారు. ఇది ప్రభుత్వానికి నష్టంకాదు? ఆలోచించడమే లేదు. మార్కెటింగు సొసైటీలుకూడా సక్రమంగా పని చేయడంలేదు. హైదరాబాదుకు తీసుకుపోకుండా మా స్వంత వూరునుండి 10 లారీల బియ్యము జెహిరాబాద్ పోయాయి. ప్రభుత్వం యీ విషయం ఆలోచించవలసిన అవసరమున్నది.

శ్రీ ఎం. బాగారెడ్డి:— ఛాలెంజిచేస్తే నేను ఒప్పుకుంటాను. జహీరాబాద్ రైస్ ప్రొడ్యూసింగ్ ఏరియా కాదు. కాబట్టి, నారాయన్‌ఖేడ్, సంగారెడ్డి, సదాశివ్‌పేట, సిద్దిపేట, నర్సాపురం, గద్వాల్ రైస్ ప్రొడ్యూసింగ్ యేరియాస్ కాబట్టి అక్కడినుంచి direct గా, rice ఎక్కువగా పండించే ఊళ్ళనుంచి యీ విధంగా Collector allot చేశారు కాబట్టే వారు తీసుకుపోయారు. కాని District Marketing Society లో store చేయలేదు. బహుశః విఠల్‌రెడ్డిగారు అలా అనుకోవచ్చు కాని, అలా జరుగలేదు.

శ్రీ విఠల్‌రెడ్డి:—ఇక్కడ ఛాలెంజిచేసే సమస్య లేదు. వారు marketing society అధ్యక్షులు. కలెక్టరుగారు సిద్దిపేటలో యెక్కువ పంట, జెహిరాబాద్‌లో తక్కువ పంట అవుతుందని చెప్పారు. సిద్దిపేటలో వర్షాలు లేక, నీరులేక నాట్లు వేయడంలేదు. కలెక్టరుగారు యిదేమీ ఆలోచించలేదు. జోగిపేటనుండి, జెహిరాబాద్‌కు తీసుకువెళ్ళవచ్చుకదా, కొడిపల్లినుండి జెహిరాబాద్‌కు తీసుకు వెళ్ళవలసిన అవసరం ఎందుకు ఏర్పడినది. ఈ విషయాలను రూల్ 74 క్రింద call attention notice క్రింద యిచ్చాను. ఆహార ఉత్పత్తి పెరగాలంటే రైతుల standard పెంచాలి. టోకు వ్యాపారస్థులనుండి, వడ్డీ వ్యాపారస్థులనుండి విముక్తిపొందాలి. భూ సంస్కరణలను వెంటనే అమలుపరచాలి. రైతులకు గిట్టుబాటుధరలు నిర్ణయించాలి. టోకు వ్యాపారం ప్రభుత్వం చేయాలి. రసాయనిక ఎరువులను రైతులకు సక్రమంగా పంపకం చేయాలి. ఇవి చేసిననాడే ఉత్పత్తి పెరుగుతుంది. బ్లాక్ మార్కెట్ లేకుండా కంట్రోలు ధరలకు రైతులకు అందుబాటులో వస్తువుండాలి. ఇవి చూడకుండా మీరు 20 సం॥లు పరిపాలించినాకాని మీరు వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెంచలేరు.

ఒక గౌరవ సభ్యుడు:—అధ్యక్షా, యీ ప్రక్కన సభ్యులు మాట్లాడుతూవుంటే time fix చేయడం జరుగలేదు. అటువైపున మాట్లాడుతూంటే 6 నిమిషాలకు యింకొక నిమిషం ఉండగానే bell కొడతారు. ఇలా చేయడం శాసనసభా సాంప్రదాయం కాదు. కొత్త సాంప్రదాయాన్ని తీసుకువస్తున్నారు, యిదేమి అధ్యక్షా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—ముఖ్యమయిన సమస్య కాబట్టి అన్ని భావాలను ప్రకటించాలని యింత సమయం ఇస్తున్నాం.

శ్రీ పి. సుబ్బయ్య:—ప్రభుత్వ పక్షంవారికికూడా అదేవిధంగా యిస్తే బాగుంటుంది. అలా కాకుండా ఒక నిమిషం ముందుగానే bell కొడతారు, యిదేమిటి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—ఇప్పుడు bell ఒకసారే కొట్టాను, ఇంతవరకు కొట్టలేదు. There is no point of order.

The House is adjourned to meet tomorrow at 8-30 a. m.

The House then adjourned till Half Past Eight of the Clock on Saturday, the 7th August 1965.